
ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
ఆదివారం 16-08-2026 పేజీలు : 16


## జెండా ఎగరని అంగన్‌వాడీ కేంద్రం

**- తాళం వేసి ఉండటంపై గ్రామస్తులు డిమాండ్**



చౌటకూర్, ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర):- చౌటకూర్ మండల కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేళ నిర్లక్ష్యం వెలుగుచూసింది. మండల కేంద్రంలోని సెంటర్-05 అంగన్‌వాడీ కేంద్రానికి తాళం వేసి ఉండటం, జాతీయ జెండాను ఎగురవేయకపోవడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. జాతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని అన్ని ప్రభుత్వ విద్యా, సంక్షేమ సంస్థల్లో త్రివర్ణ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించడం ఆనవాయితీ. అయితే, పల్లె దవాఖాన సమీపంలో ఉన్న సెంటర్-05 అంగన్‌వాడీ కేంద్రం వద్ద ఎలాంటి కార్యక్రమం నిర్వహించకుండా మూసివేయడంపై స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు సేవలందించే ఈ కేంద్రంలో కనీసం జెండా వందనం కూడా చేయకపోవడం బాధ్యతారాహిత్యమేనని ప్రజలు మండిపడుతున్నారు. జాతీయ పర్వదినాన కేంద్రానికి తాళం ఎందుకు వేశారు? పతాకావిష్కరణ ఎందుకు నిర్వహించలేదనే అంశాలపై సంబంధిత ఉన్నతాధికారులు విచారణ జరిపి స్పష్టత ఇవ్వాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# జిల్లాలో 418 కోట్ల రైతు భరోసా

## రైతుల ఖాతాల్లో జమ



- ఆరోగ్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం. అందుకే ఆరోగ్య రంగంపై ప్రత్యేక దృష్టి
- అభివృద్ధి, సంక్షేమమే మా మంత్రం సంగారెడ్డిని నంబర్ వన్ గాచేద్దాం
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి డెస్క్ విజన్ ఆంధ్ర ఆగస్టు15 : 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సంగారెడ్డిలో ఘనంగా జరిగాయి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగా హాజరై సంగారెడ్డి పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మనం 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. అమరవీరుల త్యాగఫలమే నేటి స్వతంత్ర భారతం. స్వాతంత్ర్యం అంటే కేవలం జెండా ఎగరవేయడం కాదు. ప్రతి పేదవాడు, ప్రతి రైతు, ప్రతి మహిళ, ప్రతి యువకుడు తన కాళ్లపై తాను నిలబడటమే అసలైన దామోదర రాజనర్సింహన్నారు. మన ప్రభుత్వం అదే లక్ష్యంతో ముందుకు సాగుతుందని. గతంలోని దోపిడీ, దౌర్జన్యాలను తరిమికొట్టి నేడు ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నాం. ఇది ప్రజల ప్రభుత్వం, ప్రజల కోసం పని చేసే ప్రభుత్వం అన్నారు.

**రైతు సంక్షేమే మా ప్రథమ ప్రాధాన్యం: 418 కోట్ల రైతు భరోసా..**

రైతే రాజు అని నిరూపించేందుకు మన ప్రభుత్వం కట్టుబడి ఉంది. 2025-26 సంవత్సరంలో సంగారెడ్డి జిల్లాలో 3 లక్షల 60 వేల 464 మంది రైతుల ఖాతాల్లో నేరుగా రూ. 418 కోట్లు జమ చేశాం. రైతు బీమా పథకం కింద 15 లక్షల 12 వేల 550 మంది రైతు కుటుంబాలకు 9,600 కోట్ల రూపాయల భీమా రక్షణ కల్పించాం. అదనంగా 1 లక్ష 48 వేల 205 మంది కొత్త రైతులను భరోసా పథకంలో చేర్చాం. 2025-26లో 33 వేల 540 మంది కొత్త రైతులకు 1 లక్ష 70 వేల ఎకరాలకు రూ. 405 కోట్ల 73 లక్షలు ఇచ్చాం. పంట నష్టం వచ్చినా రైతును ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు.

**మహిళా సాధికారతకు పెద్దపీట: రూ. 271 కోట్లు విడుదల**

మహిళ లేని కుటుంబం లేదు, మహిళ లేని అభివృద్ధి లేదు. అందుకే మహిళా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. 13లో...

## రిటైర్డ్ సిఐ బచ్చలి పోచయ్య గుండెపోటుతో మృతి



అందోల్ ఆగష్టు15 (విజన్ ఆంధ్రప్రతినిధి)మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని గడి పెద్దాపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ సిఐ బచ్చలి పోచయ్య గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన పోలీస్ శాఖలో సిఐగా విధులు నిర్వహించి రిటైర్డ్ అయ్యారు. సేవా కాలంలో ఎంతో నిబద్ధతతో పని చేశారు. ఆయన శుక్రవారం మృతి వార్త తెలుసుకున్న గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది, స్నేహితులు విచారం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## విజన్ ఆంధ్ర ఎఫెక్ట్..



- రైతుల పొలాలకు వ్యవసాయ అధికారులు
- పంటలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్
- ఎరువుల తనిఖీ.. - నానో యూరియా అందివ్వాలని ఆదేశం

17లో...

## తలకిందులుగా జాతీయ జెండా ఆవిష్కరణ

**చౌటకూర్ ZPHSలో వివాదం**

**- పాఠశాల హెచ్ఎం, ఎంఈఓ అనురాధ నిర్లక్ష్యంపై ఆగ్రహం**

**- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, ప్రజా సంఘాల డిమాండ్**



చౌటకూర్, ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర ): చౌటకూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తీవ్ర నిర్లక్ష్యం చోటుచేసుకుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న అనురాధ జాతీయ జెండాను తలకిందులుగా ఆవిష్కరించడం స్థానికంగా తీవ్ర వివాదానికి 3 పేజీలో...

## పుట్టినరోజు సందర్భంగా స్పీకర్‌ను కలిసిన భరత్



మర్పల్లి, ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర): మర్పల్లి గ్రామ 9వ వార్డు నెంబర్ భరత్ తన పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్‌ను శనివారం వికారాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ భరత్‌కు శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు.
తన పుట్టినరోజు సందర్భంగా స్పీకర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకోవడం ఆనందంగా ఉందని భరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నిఖిల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటి గారి జగదీష్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య వేడుకల్లో జాతీయ జెండా ఆవిష్కరణ

**- కుత్బుల్లాపూర్ జోన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**
**- జాతీయ జెండాను ఆవిష్కరించిన జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ ఐఏఎస్**
**- దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటిన అధికారులు, సిబ్బంది**
**- స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్న అధికారులు**
**- హాజరైన జీడిమెట్ల సర్కిల్ అధికారులు, సిబ్బంది**



కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర): 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కుత్బు ల్లాపూర్ జోన్ కార్యాలయ ఆవరణలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్, ఐఏఎస్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ అధికారులు, సిబ్బంది దేశభక్తిని చాటుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయుల త్యాగాలను ఈ సందర్భంగా అధికారులు స్మరించుకున్నారు. దేశ సమైక్యత, సమగ్రతను కాపాడటంతో పాటు ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది మరింత బాధ్యతతో పనిచేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి. శంకర్ సింగ్, కుత్బుల్లాపూర్ జోనల్ అధికారులు, జీడిమెట్ల సర్కిల్ అధికారులు, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలి

**- ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో సాగునీరు విడుదల**
**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 15, (విజన్ ఆంధ్ర) : దేవాదుల నుండి కాలువల ద్వారా వచ్చే నీటిని రైతులు సద్వినియోగం చేసుకుంటూ పంటలను కాపాడుకోవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలోని స్టేషన్ ఘన్‌పూర్ రిజర్వాయర్ మెయిన్ కెనాల్ ద్వారా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంట కాలువలకు సాగు నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ వద్ద గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు, కుంకుమ, పూలు సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఎల్ నీనో ప్రభావంతో దేశ వ్యాప్తంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తి స్థాయిలో వాడుకుంటూ రిజర్వాయర్ల నుండి ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో సాగు నీటి విడుదల జరుగుతుందని అన్నారు. 15రోజులు నిరంతరాయంగా నీటి విడుదల చేసి మరో 15రోజులు రిజర్వాయర్లలో నీటి నింపి మళ్ళీ 15రోజులు నీటి విడుదల జరుగుతుందని తెలిపారు. దేవాదుల ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని సుమారు 3లక్షల ఎకరాలకు సాగు నీరు అందనుందని పేర్కొన్నారు. ధర్మసాగర్, అశ్వరావుపల్లి, గండి రామారం రిజర్వాయర్ల ద్వారా సాగు నీరు విడుదల చేసినట్లు తెలిపారు. ఘన్‌పూర్ మెయిన్ కెనాల్ ద్వారా పాలకుర్తి, వర్ధన్నపేట, జనగామ నియోజకవర్గాలకు సాగు నీరు అందుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రైతుల పంటలను కాపాడటమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఇంతటి కరువు పరిస్థితులు ఉన్నప్పటికీ దేవాదుల ద్వారా సాగు నీరు విడుదల చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. దేవాదుల ప్రాజెక్ట్ ఉమ్మడి వరంగల్ జిల్లాకు పెద్ద దిక్కుగా మారిందని అన్నారు. దేవాదుల ద్వారా పాలకుర్తి నియోజకవర్గంలో 58వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు. చివరి ఆయకట్టు వరకు సాగు నీరు చేరే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాలువల ద్వారా వచ్చే నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాల ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చరిత్ర తెలుసుకోవాలి – మాజి ఆర్మీ అధికారి

బాల్కొండ (నిజామాబాదు జిల్లా)విజన్ ఆంధ్ర (ఆర్. సి)ఆగస్ట్ 15 :- ఈ సృష్టిలో పుట్టిన ప్రతీ వ్యక్తి పుట్టిన ఊరి చరిత్ర తెలుసుకోవాలని నేటి విద్యార్థులు స్వంత ఊరు చరిత్ర తెలుసుకోవల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని, నిజామాబాదు 12 వ ఆంధ్ర బెటలియన్ యన్. సి. సి (ఆర్మీ ) మాజీ ప్రథమ అధికారి నర్సింగ్ రావు విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. శనివారం రోజు ఉదయం 80 వ స్వాతంత్ర దినోత్సవ సందర్బంగా బాల్కొండ లోని మైనారిటీ గురుకుల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల్ని ఉద్దేశిస్తూ విద్యార్తులు విద్యతో పాటు క్రమ శిక్షణ కలిగి ఉంటేనే నేర్చుకున్న విద్యకు విలువ నీచ్చినట్లు ఉంటుందని గురువులు చెప్పే పాఠాలు శ్రద్దగా విని గురు శిష్య సంబంధంతో మమేకమై ఉండాలని,అలాగే గురుకులాల్లో ప్రభుత్వం ద్వారా ఇచ్చే ప్రతి వస్తువును సద్వినియోగశీ చేసుకోవాలని కోరారు. ఈ కార్య క్రంలో గురుకుల ప్రిన్సిపాల్ జి. మాదూరి సభకు అధ్యక్షత వహించి స్కూల్ విద్యార్తులు విద్యతో పాటు క్రీడల్లో అభివృద్ధి గురించి వివరించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతితో బహుమతులు అంద జేశారు. ఈ కార్యమంలో అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి సంయుక్త కార్యదర్శులు డా,, పవన్ కుమార్, సత్వావె సంతోష్ కుమార్,స్కూల్ కో ర్ధిబాటర్ స్రవంతి,ఫిజికల్ డైరెక్టర్ సౌజన్య,పీ. ఈ. టి.సునత , ఉపాధ్యాయులైన హేమలత, స్రవంతి, హేమ, సోని, రమ్యా,శివరశీజని, జ్యోతి,స్రవంతి, మంజుల పాల్గొన్నారు.



## ఉట్నూర్‌లో ఆత్రం వంశీయుల చారిత్రక కోటపై జాతీయ జెండా ఆవిష్కరణ



ఉట్నూర్, ఆగష్టు 15, (విజన్ ఆంధ్ర) : 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉట్నూర్‌లోని చారిత్రక ఆత్రం వంశీయుల రాజుల కోట వద్ద జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఐటీడీఏ ఏపివో ఆత్రం భాస్కర్ జెండాను ఆవిష్కరించగా, డిప్యూటీ డిఈఓ గోడం చందన్ ఆధ్వర్యంలో జాతీయ గీతాన్ని ఆలపించారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ కోటను మరింత అభివృద్ధి చేసి పర్యాటక, చారిత్రక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు సతీమణి వెడ్మ దృపత, తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూర్కా బాపూరావు, మెస్రం దుర్గు సర్మేడి, తొడసం దేవరావు, తొడసం అమృత్ రావు, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు పెందోర్ దాదిరావు, మార్సుకోలా తిరుపతి, సర్మేడి కొట్నాక దేవుసావ్, కుంరం జైతు, ఆడ భీంరావుతో పాటు పలువురు ఆదివాసీ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.
ఆత్రం వంశీయుల చారిత్రక వారసత్వానికి ప్రతీకగా నిలిచిన ఈ కోట వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించడం పట్ల ఆదివాసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు అందుకున్న డాక్టర్ సంపెల్లి రోహిణి మెడికల్ ఆఫీసర్

భూపాలపల్లి జిల్లా ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర )జిల్లా కేంద్రంలో అంబేద్కర్ స్టేడియంలో 80వ స్వాతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ యొక్క వేడుకలకు ముఖ్య తిథిగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే చీఫ్ విప్ ఎన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. భూపాలపల్లి జిల్లా బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు అందుకున్న డాక్టర్ సంపెల్లి రోహిణి 2023 నుండి భూపాలపల్లి లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భూపాలపల్లి సివిల్ అసిస్టెంట్ సర్జన్, మెడికల్ ఆఫీసర్ గా పనిచేస్తున్నారు. ఈ మే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించినందుకు ఉత్తమ బెస్ట్ ఎంప్లాయ్ అవార్డును చీఫ్ విప్ ఎన్నం శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మరియు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదగా అవార్డు ను అందుకోవడం జరిగింది.

## ఉత్తమ ఉద్యోగిగా విఘ్నేశ్వరికి ప్రశంసాపత్రం

గాదిగూడ, ఆగస్టు 15(విజన్ ఆంధ్ర):మండలంలోని లోకారి–కె మినీ గురుకుల బాలికల పాఠశాల వార్డెన్ ఇన్‌చార్జి, హెచ్ఎం కాత్లీ విఘ్నేశ్వరి ఉత్తమ ఉద్యోగిగా ఎంపికయ్యారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం ఉట్నూర్ ఐటీడీఏ పీఓ మంద మకరంద్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చేతుల మీదుగా ఆమె ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. పాఠశాలలో విద్యార్థినుల విద్య, వసతి, క్రమశిక్షణ, సంక్షేమం తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ విధులను సమర్థవంతంగా నిర్వహించినందుకు విఘ్నానేశ్వరిని ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రశంసాపత్రం అందుకున్న సందర్భంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు ఆమెను అభినందించారు.

## పాఠశాల అభివృద్ధికి నావంతు సహకారం అందిస్తా

**- అడెల్లి సర్పంచ్**
**- విద్యార్థులకు ఉచితంగా 'సివిల్ డ్రెస్' పంపిణీ హామీ**
**- సొంత నిధులతో విలేజ్ వాలంటీర్ నియామకం**



సారంగాపూర్ ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర) :అడెల్లి గ్రామంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ డి. సాయన్న మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం మరియు విద్యా ప్రమాణాలు పెంచేందుకు తన సొంత నిధులతో విలేజ్ వాలంటీర్‌ను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ వెల్లడించారు. అంతేకాకుండా, పాఠశాల విద్యార్థులందరికీ త్వరలోనే ఉచితంగా 'సివిల్ డ్రెస్' పంపిణీ చేస్తానని సభాముఖంగా హామీ ఇచ్చారు. చిన్నారుల నృత్యాలు, ఉపన్యాసాలు, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామాభివృద్ధికి గ్రామ ప్రజలు, ముఖ్యంగా యువత పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఊరి పురోగతికి మరియు గ్రామ అవసరాలకు సంబంధించి తన వంతుగా ఎల్లప్పుడూ అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని స్పష్టం చేశారు. విద్య, పరిశుభ్రత, మరియు మౌలిక వసతుల కల్పనలో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జ్ఞానేశ్వర్ పంచాయతీ కార్యదర్శి రజిత, పాఠశాల ఉపాధ్యాయులు పవన్ కుమార్, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

# గాదిగూడలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గాదిగూడ ఆగస్టు15:స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను గాదిగూడ మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహిం చారు. స్థానానిక మండల తహసీల్దార్ కార్యాలయంలో సత్యనారాయణ్ రెడ్డి, ఎంపీడిఓ కార్యాలయంలో శ్రీనివాస్, పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్సై రమ్య, కేజీబీవీ లో ఎస్ఓ సరస్వతి,గ్రామపంచాయతీ కార్యాలయంల్లో సర్పంచ్ ఆడ చంద్రకళ రాజు,మండాడీ పుష్పలత జాకు,ప్రభుత్వ ఆశ్రమ బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గేడం లక్ష్మణ్,రవీందర్, బాబులల్,మహిళా సంఘం సంక్షేమ కార్యాలయంలో దేవేందర్, మండల పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచిలు, పంచాయతీ కార్యదర్శిలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు,ఉపాధ్యాయురాలు,ప్రజాప్రతినిధులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. కొమరం భీం చౌరస్తాలో విద్యార్థి విద్యార్థినులతో హోరఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు.

## భూపాలపల్లి జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రుల్లో అనుమతుల్లేని ఆసుపత్రులపై చర్యలేవి?

భూపాలపల్లి జిల్లా ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర ) భూపాలపల్లి జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రుల అనుమతులు, వైద్యులు మరియు సిబ్బంది అర్హతలు, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలపై ప్రైవేట్ ఆసుపత్రుల తనిఖీలు ఎంతవరకు జరుగుతున్నాయన్నది ప్రశ్నార్థకంగా మారింది. గతంలోనే జిల్లాలో అనుమతులు లేకుండా కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ కేంద్రాలు కొనసాగుతున్నాయంటూ ఆరోపణలు వెలువడ్డాయి. గతంలో కాటారం ప్రాంతంలో అనుమతులు లేని ఆసుపత్రిపై అధికారులు సీజ్ చెసి చర్యలు తీసుకున్నారు. జిల్లాలో ఎంబీబీఎస్‌లు

ప్రస్తుతం జిల్లా అధికారిక వెబ్‌సైట్ ప్రకారం జిల్లాలో 29 ఆసుపత్రులు నమోదై ఉన్నాయి. అయితే ప్రతి ప్రైవేట్ ఆసుపత్రికి తప్పనిసరిగా అవసరమైన అనుమతులు ఉన్నాయా? వాటి కాలపరిమితి ముగిసిందా? వైద్యుల అర్హతలు, ఫైర్ సేఫ్టీ, బయోమెడికల్ వేస్ట్ నిబంధనలు పాటిస్తున్నారా? అనే అంశాలపై సమగ్ర తనిఖీల వివరాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలి. మరోవైపు కాలుష్య నియంత్రణ బోర్డు రికార్డుల్లో జిల్లాలోని పలు ఆరోగ్య సంస్థలకు బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన అనుమతులు నమోదై ఉన్నాయి. అసలు ప్రశ్న ఏంటంటే. అనుమతులు లేని ఆసుపత్రులు ఎన్ని? వాటిపై ఇప్పటివరకు ఎన్ని తనిఖీలు జరిగాయి? ఎన్ని నోటీసులు ఇచ్చారు? ఎన్ని సీజ్ చేశారు? ఎన్ని కేసులు నమోదు చేశారు? అనుమతులు లేకపోయినా వైద్యం కొనసాగిస్తున్న సంస్థలు ఉంటే వాటిపై ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడం లేదు?

అనుమతులు లేని ఆసుపత్రుల్లో వైద్యం చేయడం రోగుల ప్రాణాలతో చెలగాటమయ్యే ప్రమాదం ఉన్నందున, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మండలాల వారీగా ప్రైవేట్ ఆసుపత్రుల జాబితా, వాటి అనుమతుల స్థితి, తనిఖీల వివరాలు, తీసుకున్న చర్యలను బహిర్గతం చేయాల్సిన అవసరం ఉంది. ఫిర్యాదు వచ్చినప్పుడే స్పందించే విధానం కాకుండా.. అన్ని ప్రైవేట్ ఆసుపత్రులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, అనుమతులు లేని వాటిని గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. అలాగే నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఆసుపత్రులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## తలకిందులుగా జాతీయ జెండా ఆవిష్కరణ

దారితీసింది. పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆమె జెండాను ఎగురవేశారు. అయితే, మువ్వన్నెల పతాకం తలకిందులుగా ఎగరడాన్ని గమనించిన స్థానికులు, కార్యక్రమానికి హాజరైన ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ అభ్యంతరం తెలిపారు. దేశ గౌరవానికి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ప్రతీక అయిన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించే సమయంలో కనీస నిబంధనలు, జాగ్రత్తలు పాటించకపోవడంపై స్థానికులు, ప్రజా సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాశాఖలో బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నవారే ఇలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై ఉన్నతాధికారులు శాఖాపరమైన విచారణ జరిపి తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నందిగామలో రెపరేపలాడిన మువ్వన్నెల జండా

**- నందిగామలో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**

**- జాతీయ పతాకాన్ని ఎగురవేసిన,అధికారులు, ప్రజాప్రతినిధులు,యువజన సంఘాల నాయకులు**



నందిగామ:ఆగస్టు 15(విజన్ ఆంధ్ర న్యూస్); రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలల్లో 80 వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ కార్యాలయాలలో,గ్రామపంచాయతీ కార్యాలయలల్లో,స్థానిక పోలీస్ స్టేషన్,యువజన సంఘాల కార్యాలయాల్లో శనివారం ఆయా శాఖల వారు జాతీయ జండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా నందిగామ మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సైదులు,పోలీస్ స్టేషన్ లో సిఐ వీరబాబు, గ్రామపంచాయతీలో సర్పంచ్ కొమ్ము కృష్ణ, వ్యవసాయ సహకార పరిమితి చైర్మన్ కుందారపు వెంకట్ రెడ్డి,తదితర కార్యాలయాలలో ఆయా నాయకులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, నాయకులు మాట్లాడుతూ ఆ మహనీయుల త్యాగాలే మనకు స్ఫూర్తి అని,స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు దేశ ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తి దాయకమన్నారు. వారి ఆశయాలను ఆచరణలోకి తీసుకురావడమే వారికి అందించే ఘనమైన నివాళి అన్నారు. స్వేచ్ఛా భారతం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని గుర్తుచేశారు.వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడంతోపాటు అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేలా సమాజంలోని అన్ని వర్గాలు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. యువత దేశ భవిష్యత్‌ను నిర్దేశించే శక్తిగా ఎదిగి,సమాజ అభ్యున్నతిలో క్రియాశీలకంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం కేవలం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించే కార్యక్రమం మాత్రమే కాదని, దేశం పట్ల ప్రతి పౌరుడి బాధ్యతను గుర్తుచేసే సందర్భమని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, పరస్పర ఐక్యతతో ముందుకు సాగినప్పుడే దేశం మరింత బలోపేతమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దేపల్లి కుమారస్వామి గౌడ్, ఉపసర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్,మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్,ఆయా గ్రామాల సర్పంచులు, వార్డుసభ్యులు,పిఏసీఎస్ చైర్మన్ లు,డైరెక్టర్ లు,యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పురాతన ఖిల్లా లో ఘనంగా బాల్కొండ నియోజక వర్గంలో జోర్దార్ గ జరిగిన జెండా వందనాలు



బాల్కొండ (నిజామాబాదు జిల్లా)విజన్ ఆంధ్ర (ఆర్. సి)ఆగస్ట్ 15 :-80 వ స్వాతంత్ర దినోత్సవ సందర్బంగా బాల్కొండ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవాల సందర్బంగా బాల్కొండ నియోజక వర్గంలోని ముప్కాల్, మెండోరా, మోర్తాడ్, వెల్పుర్

కమ్మరపల్లి, భీమ్గల్ మండల కేంద్రాల్లో జెండా వందనాలు జోరుగా నిర్వహించారు. బాల్కొండ తహసీల్దర్ శ్రీనివాస్, మండల అభివృద్ధి అధికారి విజయ్ భాస్కర్ రెడ్డి, మేజర్ గ్రామ పంచా యతీ కార్యదర్శి మోహన్ నాయక్ , ఫైర్ స్టేషన్ తది తర కార్యాలయం ముందు జెండా ఆవిష్కరణ చేశారు, ఉదయం 8 గంటల నుండి బాల్కొండ పట్టణంలో మైనారిటీ,శాంబావి, వెంకటే శ్వరా, మదర్ థెరిసా తదితర పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పుర విధుల్లో కావాతు నిర్వహించారు.

పురాతన ఖిల్లాలో జెండా

1059 లో ఏర్పడిన అల్లకొండ ఖిల్లా ప్రధాన ముఖ ద్వారం మైనారిటీ, శాంబావి తదితర పాఠశాలల విద్యార్థిని విద్యార్థు ల సమక్షంలో ఖిల్లా పరిరక్షణ సమితి గౌరవ అధ్యక్షులు గొల్ల మల్లేష్ జెండా ఎగురవేశారు అధ్యక్షులు భూసం సత్యనారా యణ కార్యక్రమానికి కార్యక్రమానికి అధ్యక్షత వహించగ జెండా ఆవిష్కరణ అనంతరం ఖిల్లా పరిరక్షణ సమితి కార్యానిర్వా హక అధ్యక్షులు బి ఆర్. నర్సింగ్ రావు మాట్లాడుతూ "అల్లకుండ పురీ రమ్యా నగ్రె: నవబి రావృతా ! తత్రేషా తు మహాయోద అల్లయ్య కొండయ్య ప్రతిష్టితా!! "తొమ్మిది కొండల చేత చుట్టబడి అల్లయ్య కొండయ్య లచే నిర్మిత మైన ఖిల్లా పూర్వం రెండవ రాజధానిగ పేరు ప్రాక్యతలు ఉన్నాయని ఇంతటి చరిత్ర గల ఊరిలో పుట్టిన మనుషులు ఊరి చరిత్ర మరిచి పోతున్నారని అయన ఆవేదన వ్యక్తం చేసారు. " చరిత్ర తెలిసిన వాడు చరిత్ర కారుడే అనీ, చరిత్ర తెలియని వాడు చరిత్ర హీనుడుతో సమానం అని అయన పేర్కొ న్నారు."నాది నాది యనుచు స్వార్థబుద్ది కలిగి,కోట్లు కూడబెట్ట కోర్కెల ఇచి, కాసుమైనరాదు కాటికిన్ నీతోడు నిశ్చయంబు గాను నిముషదేవి " పుట్టడం గొప్ప కాదు - పది మందితో గొప్ప వాడు అని పంచుకోవడం గొప్ప అనీ, పురాతన కట్టడాలు శితిలావుతున్నా యని అయన ఆవేదన వ్యక్తం చేసారు. ఖిల్లా అభివృద్ధికి గ్రామ పంచాయతీ ద్వారా పలు తెర్మానాలు చేసి పురా వస్తు శాఖ దృష్టికి తీసుక వెళ్లాలని కోరగా సమావేశానికి హాజరైనా బాల్కొండ మేజర్ గ్రామ సర్పంచ్ గాండ్ల రాజేష్ మాట్లాడుతూ పూర్వ అల్లకొండ ఖిల్లా అభివృద్ధికి పాటు పడతానని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పూరా వస్తు శాఖ అగీకరిస్తే ఖిల్లా లో తారు రోడ్డు వేస్తామని అలాగే అల్లకొండ ఖిల్లాను పర్యాటక కేంద్రంగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత అధికారుల్ని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జి. రాజేందర్, గ్రామ పాలక సభ్యులు హాజరు కాగా కార్యమంలో అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి సంయుక్త కార్యదర్శులు డా,, పవన్ కుమార్, సత్యావె సంతోష్ కుమార్, నవీన్, బాల్కొండ బి. జె. పి అధ్యక్షులు అంబటి నవీన్, సాయికిరణ్ సిరియాల జగన్ తోట నాగేష్ నగేష్ అంబటి కిషన్ పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటన వేళ బీజేపీ, బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్ట్

చౌటకూర్, ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర):- సంగారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో చౌటకూర్ మండలానికి చెందిన బీజేపీ, బీజేవైఎం నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా భద్రతా చర్యల్లో భాగంగానే ఈ అరెస్టులు చేసినట్లు సమాచారం. పోలీసుల చర్యపై బీజేపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్య్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడిచినా ప్రజాస్వామ్యంలో ప్రజల పక్షాన నిలిచి ప్రభుత్వాన్ని ప్రశ్నించే స్వేచ్ఛ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించినందుకు అరెస్టులు, నిర్బంధాలకు పాల్పడటం సరికాదని మండిపడ్డారు. అక్రమ కేసులు, ముందస్తు అరెస్టులతో ప్రతిపక్షాల గొంతు నొక్కలేరని నాయకులు హెచ్చరించారు. ప్రజా సమస్యలపై నిలదీయడం తమ ప్రాథమిక హక్కు అని, నిర్బంధాలు మానుకుని ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన/కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్, ప్రభు గౌడ్, రాజు మాస్టర్, మంగలి రాము, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మర్పల్లి, ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర): మర్పల్లి మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. రామేశ్వర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి నాయకులు, కార్యకర్తలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని సూచించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవిస్తున్న మనం దేశ ఐక్యత, సమగ్రత, గౌరవాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీమంత్ కుమార్, నాయకులు జైపాల్, రమేష్, మల్లేశం, గణేష్, రవీందర్ రెడ్డి, శేఖర్, గిరీష్, మధుకర్, ఆనందం, నరేష్, శుభాష్, బలవంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

### 80వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జెండా ఆవిష్కరించిన ప్రధానోపాధ్యాయులు గురునాథ్

హత్నూర , విజన్ ఆంధ్ర ఆగస్టు 15 : తేదీ 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హత్నూర మండల పరిధిలోని మధుర గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో శనివారం నాడు జాతీయ జెండా ఎగరవేశారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గురునాథ్ నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బిక్షపతి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రాన్ని అందించిన ఎందరో మహానుభావుల పోరాటాలు సమరస్కరించుకుంటూ తీవరణ పథకాన్ని ఎగురవేయడం జరిగిందని వారు తెలిపారు దేశ స్వాతంత్ర వేడుకల అపురూప ఘట్టమైన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలుఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు దేశభక్తి భావాలను చాటుతూ జాతి కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు ఘన నివారణర్థిస్తూ దేశ ప్రజలందరికీ హృదయపూర్వక స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గురునాథ్ నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బిక్షపతి శ్రీకాంత్ కిషన్ రమేష్ ప్రసాద్ మల్లేష్ సాయిబాబా రాందాస్ శేఖర్ రమేష్ ప్రవీణ్ రాజశేఖర్ మరియు విద్యార్థిని విద్యార్థులు గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు



## క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఘనంగా 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ లోని క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. వందేమాతరం గేయంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీ అల్జాపూర్ శ్రీనివాస్ గారు జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు కళాశాల ఎన్ సి సి క్యాడెట్ల పేరేడ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ఈ సందర్భంగా నిర్వహించిన ఎన్ సి సి ర్యాంక్ సెర్మని లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన జూనియర్ అండర్ ఆఫీసర్ యువరాజ్ ర్యాంకును అందుకున్నారు ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ శ్రీ అల్జాపూర్ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను దేశ స్వాతంత్రం కోసం పోరాడి స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను వివరించారు దేశ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు విద్యార్థులు విద్యతోపాటు దేశభక్తి క్రమశిక్షణ సేవాభావం నైతిక విలువలు మరియు బాధ్యత యుతమైన పౌరసత్యాన్ని అలవర్చుకోవాలని సూచించారు విద్యార్థులు తమ ప్రతిభను దేశ ప్రగతికి ఉపయోగించి భవిష్యత్తులో సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ అల్జాపూర్ దేవేందర్ గారు మాట్లాడుతూ స్వతంత్రం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకోవాలి అని అన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ నూతన ఆలోచనలతో ముందుకు సాగాలని తమ ప్రతిభను సమాజం మరియు దేశ అభివృద్ధికి ఉపయోగించాలని ఆకాంక్షించారు ప్రతి విద్యార్థి బాధ్యతయుతమైన పౌరుడిగా ఎదిగి దేశానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ డా. కె శ్రీనివాస్ గారు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం మన దేశ స్వేచ్ఛ కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను గుర్తుచేసే గొప్ప పర్వదినం అని అన్నారు విద్యార్థులు స్వతంత్ర సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు నైతిక విలువలు నాయకత్వం లక్షణాలు మరియు సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలని అన్నారు ప్రతి విద్యార్థి తన ప్రతిభను సమాజానికి దేశానికి ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేసుకొని దేశ ప్రగతిలో భాగస్వామి కావాలని ఆకాంక్షించారు.

కళాశాల ఏవో శ్రీ బి నరేందర్ గారు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం ప్రతి ఒక్కరిలో దేశభక్తి స్ఫూర్తిని నింపే పర్వదినం అని అన్నారు స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశా ఐక్యత సమగ్రత మరియు అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల యజమాన్యం అధ్యాపకులు, విద్యార్థులు ఎన్ సి సి క్యారెట్లు మరియు కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంతోమంది మహనీయుల త్యాగఫలమే నేటి స్వతంత్ర దినోత్సవం

**- వినాయక సూపర్ స్పెషాలిటీ చైర్మన్ విటల్ నాయక్.**

**- వినాయక ఆసుపత్రి ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.**

**- జాతీయ జెండా ఆవిష్కరించిన ఆసుపత్రి సిఓ వర్శ ప్రశాంతి**





తాండూరు, ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర): ఎంతోమంది మహనీయుల త్యాగఫలమే నేటి ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం అని వినాయక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి చైర్మన్ విట్టల్ నాయక్ అన్నారు. శనివారం ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ పురస్కరించుకొని తాండూరు పట్టణంలోనే శాంతి నగర్ లో వినాయక ఆసుపత్రి లో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సి ఓ వర్శ ప్రశాంతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రి సిబ్బందికి తాండూరు పట్టణ ప్రజలకు 80వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆస్పత్రి చైర్మన్ విట్టల్ నాయక్ ఆస్పత్రి వైద్యులు సిబ్బందికి, తాండూరు పట్టణ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 1947 ఆగస్టు 15న మన భారతదేశం బ్రిటిష్ పాలన నుండి స్వేచ్ఛ పొంది. దాదాపు 200 సంవత్సరాల పోరాటం, లక్షల మంది త్యాగాల ఫలితమే ఈ స్వాతంత్ర్యం. మహాత్మా గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్, భగత్ సింగ్ లాంటి మహనీయుల కృషి వల్లే ఈరోజు మనం స్వేచ్ఛగా ఊపిరి పీలుస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్యం అంటే కేవలం సెలవు కాదని, దేశాన్ని, సమాజాన్ని బాగుచేసే బాధ్యత మన అందరిపైనా ఉందని అన్నారు. “ప్రజల కోసం ప్రజా శ్రేయస్సు కోసం” పనిచేసే నాయకులను, సేవకులను గుర్తించి, వారికి మద్దతు ఇవ్వడమే అసలైన దేశభక్తి అన్నారు. ఈ వేడుకలలో ఆసుపత్రి వైద్యులు మరియు జి ఎన్ ఎం, ఏఎన్ఎం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షాబాద్ మండలంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

షాబాద్, ఆగస్టు 15(విజన్ ఆంధ్ర) : షాబాద్ మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో షాబాద్ సీఐ లక్ష్మీ రెడ్డి షాబాద్ పోలీస్ స్టేషన్ లో, షాబాద్ తహాశీల్దార్ ఎం డి అన్వర్ తహాశీల్దార్ కార్యాలయంలో, ఎంపీడీఓ అపర్ణ ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ గ్రామాల సర్పంచులు గ్రామాలలో, అధికారులు, ప్రజాప్రతినిధులు తమ కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేసి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల సేవలను ఈ సందర్భంగా వారు కొనియాడారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ...స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందని అధికారులు పేర్కొన్నారు. దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. యువత దేశభక్తి, క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్యాలయాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు....

**- కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల శేషా రెడ్డి**



అందోల్ ఆగష్టు 15 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లా అల్లాదుర్గంలో ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి పాల్గొన్న అనంతరం అల్లాదుర్గం మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వద్ద జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల ప్రజలందరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా శేషారెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను అర్పించారని, వారి త్యాగాలు, దేశ ప్రజల సంఘటిత పోరాట ఫలితాంగానే స్వాతంత్రం సిద్ధించందని తెలిపారు. ఆ మహనుభావుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశలు, ఆశయాలకు అనుగుణంగా భారత దేశ అభివృద్ధి దిశలో భాగస్వాములు కావాలని శేషారెడ్డి పిలుపునిచ్చారు. దేశంలో కుల, మత, ప్రాంత బేధాలు ఉండవద్దని, దేశ ప్రజలందరికీ సమాన హక్కులు, అవకాశాలు ఉండాలని అసమానతలు లేని సమాజం నిర్మాణం కావాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగాన్ని మనకు అందించారాని పేర్కొన్నారు. దాని ఫలితాంగానే నేడు మనమందరం కూడా గౌరవంగా తల ఎత్తుకొని జీవించగలుగుతున్నామని తెలిపారు. భవిష్యత్ లో ప్రజల అవసరాలను ముందుగానే గుర్తించి అందుకు అనుగుణంగా రాజ్యాంగంలో ఆర్టికల్స్ పొందుపర్చారాని అలా పొందు పర్చిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోగలిగమని పేర్కొన్నారు. పటిష్టమైన రాజ్యాంగం ఉన్నందువల్లనే భారత దేశం సమైక్యంగా సమగ్రంగా భిన్నత్వంలో ఏకత్వాంగా పురోగమిస్తుందని తెలిపారు. రాజ్యాంగం మనకు హక్కులు కల్పించింది రాజ్యాంగాన్ని మనం కాపాడుకుంటే రాజ్యాంగం మనల్ని కాపాడుతుందని అన్నారు. ప్రస్తుతం కొన్ని రాజకీయ పార్టీలు వారి స్వార్థం కోసం రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని, ఆ కుట్రలను ప్రతీ ఒక్క దేశ పౌరుడు తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. లౌకిక దేశమైన భారత దేశాన్ని మతతత్వ దేశంగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దేశ అభివృద్ధిని పక్కన పెట్టి దేవుని పేరుతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కుల, మత, ప్రాంతాలను మర్చిపోయి అందరం కలిసి బ్రతుకుతున్న దేశంలో రాజ్యాంగానికి తూట్లు పొడిచి వ్యవస్థను నాశనం చేయవద్దని పాలకవర్గాలు, రాజకీయ పార్టీలను కోరారు. ఈకార్యక్రమంలో, సర్పంచ్ల ఫోరమ్ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, డిసిసి జిల్లా కార్యదర్శి బాలకిషన్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బలరాం, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బేతయ్య ,ఉపాధ్యక్షుడు సాయిబాబా,సర్పంచులు శంకర్ నాయక్, వీరన్న,మన్యా నాయక్,మండల స్థాయి నాయకులు, జెమిని బాయ్, సత్యనారాయణ, రోషన్,సిద్ధు, చెన్నప్ప, సాయిలు, బాలరాజ్, శ్రీనివాస్ గౌడ్, శంకర్ నాయక్, రాజా గౌడ్, భాను, నర్సింలు, సంగమేశ్వర్, సాయిలు, రామ్ రెడ్డి, ప్రభు, సదానందం, సురేష్ గుప్తా,షేక్ మదర్ ,రాజు, వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన ఏసీపీ మోహన్ కుమార్**

**- ఉత్తమ పోలీసులకు అవార్డ్ అందజేసిన ఏసీపీ**

బోడుప్పల్,ఆగస్ట్ 15(విజన్ ఆంధ్ర) : మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఏసీపీ మోహన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసు సిబ్బందితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించి జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మోహన్ కుమార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జలేందర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు నర్సింగ్ రావు,శివకుమార్, బి.శ్రీనివాస్,యాకన్న,తిరుపతి,శ్రీనివాస్,ఏడుకొండలు,ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తలకొండపల్లి మండల కేంద్రంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న**

**ఉప్పల ఆశ్రమ విద్యాలయం చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్**

**రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

తలకొండపల్లి, ఆగష్టు 15, (విజన్ ఆంధ్ర): 80వ భారత స్వతంత్ర దినోత్సవ సందర్భంగా తలకొండపల్లి మండల కేంద్రంలోని ఉప్పల బాలికల ఆశ్రమ పాఠశాలడ కళాశాల నందు ఎంతో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించటంతో పాటు బాలికల యొక్క ప్రభాతభేరి మరియు వారి యొక్క నృత్యాలు దేశభక్తిని చాటే విధంగా ఉన్నాయని పలువురు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉప్పల అఖిల్ , పాఠశాల ప్రిన్సిపల్ పరమేశ్వరి , పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, పెద్దలు పాల్గొనడం జరిగింది.

## హుస్నాబాద్ మున్సిపాలిటీకి మరో ప్రతిష్టాత్మక అవార్డు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగష్టు 15 : ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో హుస్నాబాద్ మున్సిపాలిటీ తయారుచేసిన డ్రై హెలీ శకటానికి ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. ఈ సందర్భంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం,డ్రై వేస్ట్ సేకరణను ప్రోత్సహించడం, ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం లక్ష్యంగా కొద్దీ రోజుల క్రితం హుస్నాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ టి. మల్లిఖార్జున్ గౌడ్, పాలకవర్గం చైర్ పర్సన్ దండి లక్ష్మి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమానికి ఈ అవార్డు దక్కింది. ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బి సి సంక్షేమ శాఖ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు జిల్లా కలెక్టర్ హైమావతి చేతుల మీదుగా హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ రవి కుమార్, జవాన్ శ్రీకాంత్,సిబ్బంది కిరణ్, సురేష్,రాజు అందుకున్నారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ రూపొందించిన డ్రై హెలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఒక సాధారణ తోపుడు బండిని హెలికాప్టర్ ఆకారంలో వినూత్నంగా రూపొందించి, దాని ద్వారా డ్రై వేస్ట్ మరియు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను సేకరిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. ప్రజల నుంచి సేకరించిన ప్లాస్టిక్ బాటిళ్లను సృజనాత్మకంగా వినియోగించడం ఈ కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. డ్రై హెలీ ద్వారా ఇంటింటికీ వెళ్లి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడంతో పాటు, ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా జ్యూట్ బ్యాగుల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ ప్రజలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్నారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్ సభ్యులు,మున్సిపల్ అధికారులు, మరియు డ్రై హెలీ కార్యక్రమంలో భాగస్వాములైన సిబ్బందిని అభినందించారు. ఈ అవార్డు హుస్నాబాద్ మున్సిపాలిటీ చేపడుతున్న పర్యావరణహిత, వినూత్న పారిశుద్ధ్య కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు.

## సీతానగర్ గ్రామంలో తడి చెత్త పొడి చెత్త కార్యక్రమం

అందోల్ ఆగష్టు 15(విజన్ ఆంధ్ర ప్రతినిధి) 80వ జాతీయ జెండా పురస్కరించుకొని మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని సీతానగర్ గ్రామంలో శనివారం గ్రామ పంచాయతీలో సర్పంచ్ శోభ ఆధ్వర్యంలో తడి చెత్త పొడి చెత్త కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైనా అల్లాదుర్గం మండల ప్రజా పరిషత్ అధికారి వేదప్రకాష్ రెడ్డి. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిత, టి ఏ సాయి ,లక్ష్మయ్య మాజీ సర్పంచ్ ,వార్డు సభ్యులు నాగయ్య, చెందర్, వెంకటేష్,మణెమ్మ, సుశీల,నాయకులు పవన్, , సంతోష్,నర్సింలు ,తదితరులు పాల్గొన్నారు



## ఆ మహనీయుల త్యాగఫలమే భారతదేశ స్వాతంత్ర్యం

**- అమరుల త్యాగలను స్మరించుకుందాం.**

**- చాకలిదానిగుట్ట తండా సర్పంచ్ గబ్రు చౌహాన్.**

**- సిడి తాండలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**

నందిగామ:ఆగస్టు 15(విజన్ ఆంధ్ర న్యూస్); ఆ మహనీయుల త్యాగఫలితమే భారతదేశ స్వాతంత్ర్యమని,అమరుల త్యాగలను స్మరించుకుందామని సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నందిగామ మండలంలోని సీడీ తాండ గ్రామపంచాయతీ కార్యాలయం లో స్థానిక సర్పంచ్ గబ్రు చౌహాన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిడి తాండ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహాత్మాగాంధీ,నేతాజీ సుభాష్ చంద్రబోస్,అల్లూరి సీతారామరాజు,చంద్రశేఖర్ ఆజాద్,సర్దార్ వల్లభాయ్ పటేల్,జవహర్‌లాల్ నెహ్రూ వంటి ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,వారి పోరాటం వల్లే నేడు స్వేచ్ఛగా జీవిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఆ మహనీయుల త్యాగాలే మనకు స్ఫూర్తి అని,స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు దేశ ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమన్నారు. వారి ఆశయాలను ఆచరణలోకి తీసుకురావడమే వారికి అందించే ఘనమైన నివాళి అన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడంతోపాటు అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేలా సమాజంలోని అన్ని వర్గాలు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. యువత దేశ భవిష్యత్‌ను నిర్దేశించే శక్తిగా ఎదిగి,సమాజ అభ్యున్నతిలో క్రియాశీలకంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రవీందర్ నాయక్,ఉప సర్పంచ్ రవీందర్ నాయక్, వార్డు సభ్యులు జటావత్ రాజేష్, జటావత్ మాధవి లక్ష్మణ్ నాయక్,బుజ్జి శంకర్ నాయక్,శ్రీను నాయక్,శాంతి శ్రీను నాయక్, నాగేష్ నాయక్,పత్తి శ్రీను నాయక్,తాండ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ 35వ జన్మదిన వేడుకలు

భూపాలపల్లి జిల్లా ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర ) కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ 35వ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ఎన్ఎస్‌యూఐ (చీఖ×) ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బట్టు కరుణాకర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దవాడ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బట్టు కరుణాకర్ గారు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, యువత మరియు విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. బట్టు కరుణాకర్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పందిల్ల గ్రామంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగస్టు 15 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా సర్పంచ్ రమేష్ గ్రామంలోని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్రం కొరకు పోరాడి పోరాడిన జాతీయ నాయకులను స్మరించుకున్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు విద్యార్థులకు స్వీట్స్ నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. ఎందరో త్యాగమూర్తుల ఫలితంగా స్వాతంత్రం ఏర్పడిందని విద్యార్థులు బాగా చదువుకుని వృద్ధిలోకి, ఉన్నత స్థానాల్లోకి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి పాలకవర్గం ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఉత్తమ అధికారిగా విద్యుత్ శాఖ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్న చిలుకానగర్ ఏఈ

బోడుప్పల్,ఆగస్ట్15(విజన్ ఆంధ్ర) : 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా చిలుకానగర్ విద్యుత్ శాఖ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మెరిటోరియస్ సర్టిఫికెట్ అందుకున్నారు.

విద్యుత్ శాఖలో విధి నిర్వహణలో ప్రతిభ కనబరుస్తూ, ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడంలో చూపిన సేవలను గుర్తిస్తూ ఈ సర్టిఫికెట్ అందజేసినట్లు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సత్కారం పొందడం గర్వంగా ఉందని వినయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, సహచరులు ఆయనకు అభినందనలు తెలిపారు. ప్రజలకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సేవలు అందించేందుకు మరింత అంకితభావంతో పనిచేస్తానని ఆయన తెలిపారు.



## బీజేపీ ఆధ్వర్యంలో గణపురం మండల కేంద్రంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

భూపాలపల్లి జిల్లా గణపురం ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర ) భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గణపురం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు సోమ దామోదర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా కార్యదర్శి, మండల ఇన్‌చార్జ్ శివనాత్రి వేణు, ఎస్టీ మోర్చా రాష్ట్ర కమిటీ సభ్యుడు దుప్పటి భద్రయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుని వారికి ఘన నివాళులు అర్పించారు. గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే "వికసిత్ భారత్" సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. దేశ ప్రగతి, పేదల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయమని పేర్కొంటూ, "దేశమే ప్రథమం" అనే సిద్ధాంతంతో కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా దేశ ప్రయోజనాలే ప్రతి భారతీయుడి పరమావధి కావాలని పిలుపునిచ్చారు.



ప్రతి ఒక్కరిలో దేశభక్తి, జాతీయ భావం పెంపొందాలని, దేశ రక్షణ, అభ్యున్నతిలో భాగస్వాములు కావడమే అమరవీరులకు నిజమైన నివాళి అని అన్నారు. చివరి వ్యక్తికి కూడా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా బీజేపీ పనిచేస్తోందని, పార్టీ సిద్ధాంతాల పట్ల ప్రతి కార్యకర్త అంకితభావంతో సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు మంద మహేష్, మండల నాయకులు గొర్రె రవి, మాదాసు మొగిలి, మాడిశెట్టి సాంబశివుడు, మహిళా మోర్చా నాయకురాలు బొల్లం అరుణ, వేముల రమేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గారి విగ్రహం కేవలం ఒక రూపం కాదు...

### అది సమానత్వానికి ప్రతీక, సామాజిక న్యాయానికి నిలువెత్తు రూపం -ఎమ్మెల్యే జారే

విజన్ ఆంధ్రా 16 ఆగస్ట్ 2026 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట :భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ రాజ్యాంగ నిర్మాత విగ్రహం నాటి నేటి రాభోయే భావితరాల గర్వకారణం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అనంతరం ఆయన మాట్లాడుతూ– ఈ విగ్రహం సమానత్వానికి ప్రతీక అని, సామాజిక న్యాయానికి చిహ్నమని, ప్రతి పేద కుటుంబానికి ఆశాజ్యోతిగా మరియు ప్రతి యువకుడికి స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. అంబేద్కర్ జీవితం మనందరికీ ఆదర్శమన్నారు. చిన్నతనంలోనే కుల వివక్షను ఎదుర్కొని చదువుతో ప్రపంచాన్ని గెలిచారని కొనియాడారు. పుట్టుక మన చేతిలో ఉండదు, కానీ జీవితాన్ని ఎలా తీర్చిదిద్దుకోవాలో మన చేతిలోనే ఉంటుందని ఆయన మనకు గొప్ప సందేశం ఇచ్చారన్నారు. బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ బహుభాషావేత్త, ఆర్థికశాస్త్రం, రాజకీయశాస్త్రం, న్యాయశాస్త్రం, చరిత్ర అన్నింటిలో నిష్ణాతులని తెలిపారు. అణగారిన వర్గాల కోసం జీవితాంతం పోరాటం చేశారని, సమాజం కోసం జీవిస్తూ అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. గౌరవంగా జీవించడం ప్రతి మనిషి హక్కు అని నేర్పించారని, మన దేశానికి ఆయన అందించిన అత్యంత గొప్ప కానుక రాజ్యాంగ రూపకల్పనే అని స్పష్టం చేశారు. రాజ్యాంగం ద్వారా ప్రతి భారతీయుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అందించినందుకే ఆయనను భారత ప్రజాస్వామ్య శిల్పిగా పిలుస్తామన్నారు. యువత బాబాసాహెబ్ జీవితాన్ని చదవాలని, రాజ్యాంగాన్ని తెలుసుకుని విద్యను ఆయుధంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ చెప్పిన మార్గంలో సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, మానవ గౌరవం కోసం మనమందరం కలిసి ముందుకు సాగుదామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్ పర్సన్ జూపల్లి శశికళ,వైస్ చైర్మన్,ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి,అంబేద్కర్ కమిటీ సభ్యులు,మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు....

## దేశ గౌరవాన్ని నిలబెట్టేలా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

- మదర్సా ముహ్తమిమ్' సమ్మీఉద్దీన్
- జాజుగుట్ట మదర్సాలో జెండా వందనం

చేవెళ్ల, ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర) : దేశ స్వాతంత్ర్యానికి ప్రతీకగా నిలిచిన జాతీయ జెండాకు ప్రతి ఒక్కరూ గౌరవం ఇవ్వాలని మదర్సా ముహ్తమిమ్ (ప్రిన్సిపల్) సమ్మీఉద్దీన్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ 11వ వార్డు జాజుగుట్టలోని మదర్సా దారుల్ ఉలూం హుస్సేనియాలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మదర్సా ప్రిన్సిపల్ సమ్మీఉద్దీన్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. విద్యార్థులు జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి దేశభక్తిని చాటుకున్నారు. జాతీయ గీతాన్ని ఆలపించి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సమ్మీఉద్దీన్ మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి స్వాతంత్ర సమరయోధులను ఆదర్శంగా తీసుకొని దేశానికి సేవ చేయాలని సూచించారు. కార్యక్రమానికి హాజరైన కౌన్సిలర్ పైండ్ల మధుసుధన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఎండి జాహేద్ మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు దేశ సమైక్యత, సోదరభావాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు యూనుస్ పాషా, మాజీ వార్డు సభ్యులు రవీందర్, గౌడ్, చాన్ పాషా, మల్లేష్, నర్సింలు, రవి, మహేందర్ రెడ్డి, ఖాలేద్, కలీమ్, బషీర్, రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మదర్సా నిర్వాహకులు పాల్గొన్నారు.

## చౌటకూర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్లు, స్టీల్ గ్లాసుల పంపిణీ.. కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం
- సర్పంచ్ పార్కల రాంరెడ్డి ఆధ్వర్యంలో

చౌటకూర్, ఆగస్టు 15:- సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ పార్కల రాంరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక (ఎంపీపీ) పాఠశాలలో విద్యార్థులు అంబలి తాగేందుకు వీలుగా స్టీల్ గ్లాసులను అందజేయడంతో పాటు, నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం పట్ల గ్రామస్తులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అనురాధ, ఎమ్మార్వో నామాల కిష్టయ్య, ఎంపీడీవో శంకర్, సర్పంచ్ పార్కల రాంరెడ్డి పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలని సూచించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని, ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో గ్రామ వార్డు సభ్యులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, ప్రజాప్రతినిధులు, యువకులు, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాధిక జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాలలకు చేయూత..

**- ఉన్నత పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్**

**- ప్రాథమిక పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేత**

కుకునూరుపల్లి, ఆగష్టు 15,విజన్ ఆంధ్ర : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దివంగత రాయపోల్ రాధిక జ్ఞాపకార్థం ఆమె భర్త రాయపోల్ పర్శరాములు సౌండ్ బాక్స్, భోజన ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల సౌకర్యార్థం సౌండ్ సిస్టమ్, విద్యార్థుల కొరకు భోజన ప్లేట్లు అందించిన దాత పర్శరాములు ఉదారతను, వారి సేవా నిరతిని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. దాతల సహకారం పాఠశాల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బచ్చలి సత్తయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెళ్లి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా ఆగస్ట్ 15 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ గోనే లహరి రఘు గారు. మరియు మున్సిపల్ కమిషనర్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

అనంతరం. 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆర్మూర్ లో గల క్లాక్ టవర్ వద్ద జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గోనే లహరి రఘు. ఆర్మూర్ పట్టణంలోని 35 వ వార్డు కౌన్సిలర్ సడక్ వినోద్ గారు మరియు 19వ వార్డ్ కౌన్సిలర్ విజయ్ అగర్వాల్ గారు. 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పలు కాలనీలో జెండా ఆవిష్కరించారు మరియు ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు ఎస్ కే బబ్లు కలిగోట శ్రీనివాస్ చెగంటి విజయ్ సడక్ అరుణ్ లక్కాకుల రంజిత్ సడక్ విజయ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గౌరవెల్లి ప్రాజెక్టుపై ఉన్న కేసులను తొలగించి నీళ్లు నింపే బాధ్యత మంత్రి పొన్నందే

**- కరువు పరిస్థితుల దృష్ట్యా సాగు, తాగునీటి పై దృష్టి సారించాలి**

**- బొమ్మలు, పార్కులు ప్రజల కడుపులు నింప లేవు**

**-హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగస్టు 15 : ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ మెట్ట ప్రాంతానికి జీవనాధారమైన గౌరవెల్లి రిజర్వాయర్ పై ఉన్న ఎన్జీటీ కేసును తొలగించి ప్రాజెక్టును పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం రోజున హుస్నాబాద్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్ళు గడిచినా స్థానికంగా ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ కనీసం ఎన్జీటీ కేసును రద్దు చేయించలేకపోయాడని విమర్శించారు. ముంచుకొస్తున్న కరువు పరిస్థితుల దృష్ట్యా వెంటనే ఎన్జీటీ కేసును ఎత్తివేయించి ప్రాజెక్టులో నీళ్లు నింపినట్లైతే బోర్లు, బావుల్లో భూగర్భ జలాలు పెరిగి రైతులకు పంటలు పండుతాయన్నారు. ప్రాజెక్టులో నీళ్లు నింపే బాధ్యతను మంత్రి పొన్నం తీసుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టును పూర్తిచేసి ట్రయల్ రన్ కూడా చేసి నీళ్లు నింపామని చెప్పారు. ఇప్పుడు ఇక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులే ప్రాజెక్టు పూర్తి కావడం తట్టుకోలేక కొందరిని ఉసిగొలిపి ఎన్జీటీలో కేసులు వేయించి ప్రాజెక్టును అడ్డుకున్నారని ఆరోపించారు. వాళ్లు వేయించిన కేసులు ఇప్పుడు వారి మెడకే చుట్టుకున్నాయని ఎద్దేవా చేశారు. కేవలం పర్యావరణ అనుమతుల కేసులు కోర్టు కొట్టి వేయడంతోనే పటాకాలు కాల్చి సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రధాన అడ్డంకి అయిన ఎన్జీటీ కేసు అలాగే ఉందని ఇక్కడి కాంగ్రెస్ నాయకులకు తెలియకపోవడం హాస్యాస్పదమన్నారు. ఇకముందు



పర్యావరణం, ఎన్జీటీ అనుమతులపై కోర్టుకు రావద్దని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది అనేది గమనించాలన్నారు.

హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం లోను, ప్రధాన సమస్యల పరిష్కారం లోను ఇక్కడి నాయకులు దృష్టి సారించడం లేదని అన్నారు. రహదారుల్లో బొమ్మలు పెట్టి అక్కడక్కడ పార్కులు కట్టి కేవలం పై మెరుగులకు సంబంధించిన పనులు చేయడం వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. ఇప్పటికైనా మేడ్ మానేరు తోటపల్లి ద్వారా చిగురుమామిడి, సైదాపూర్ మండలాలకు దేవాదుల, కాకతీయ కాలువ ద్వారా ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాలకు నీళ్లు ఇవ్వడంతో పాటు త్వరలోనే గౌరవెల్లి రిజర్వాయర్ ను కూడా నింపి అక్కన్నపేట, కోహెడ, హుస్నాబాద్ మండలాలకు సాగు, తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని మంత్రిని డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయే రోజుల్లో ఎదురయ్యే తాగునీటి సమస్యల పై ప్రజలు చేసే ఆందోళనలు, ఉద్యమాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రజాప్రభుత్వం లక్ష్యం తెలంగాణ రైజింగ్

-2047 విజన్‌తో రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలబెడతాం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస రెడ్డి.....

భూపాలపల్లి జిల్లా ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర ) 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

ముందుగా ప్రాంగణానికి చేరుకున్న విప్ కు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణ తదితరులు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. వారి పోరాటాలు, త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని పేర్కొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు ప్రాధాన్యతనిస్తూ, సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ తెలంగాణను విశ్వవేదికపై సగర్వంగా నిలబెట్టేందుకు కృషి చేస్తోందని ప్రభుత్వ విప్ తెలిపారు.

భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు భూ భారతి చట్టాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని 223 గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి 53,763 దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి అర్హులకు భూ పట్టాలు జారీ చేస్తున్నామని తెలిపారు. భూముల రీ-సర్వే కోసం 70 గ్రామాలను ఎంపిక చేయగా, 7 మండలాల్లోని 15 గ్రామాల్లో రీ-సర్వే పనులు కొనసాగుతున్నాయని వివరించారు.

సంక్షేమ వసతిగృహాల్లో మెరుగైన వసతులు

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 62 వసతిగృహాల్లో కామన్ డైట్ అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

మహిళలు, చిన్నారులు, దివ్యాంగుల సంక్షేమం

జిల్లాలో 644 అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. 3,558 మంది చిన్నారులకు యూనిఫామ్స్ అందించామని, 28 మంది దివ్యాంగులకు రూ. 19.50 లక్షల విలువైన ఉపకరణాలు అందజేసినట్లు తెలిపారు. దివ్యాంగుల కోసం రూ. 23 లక్షలతో కమ్యూనిటీ భవనం, పిల్లల వసతి కోసం రూ. 1.10 కోట్లతో చిల్డ్రన్స్ హోం నిర్మిస్తున్నామని వివరించారు.

వైద్య రంగంలో విస్తృత సేవలు

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆరోగ్య రంగానికి ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ విప్ తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 8,679 మందికి రూ. 40.75 కోట్ల విలువైన వైద్య సేవలు అందించామని, అసంక్రమిత వ్యాధుల నియంత్రణలో భాగంగా 1,45,767 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించినట్లు తెలిపారు.

జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఎంఆర్ఐ, సీటీ స్కాన్, వెంటిలేటర్లు ఏర్పాటు చేయడంతో ప్రజలు వైద్య పరీక్షల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గిందని పేర్కొన్నారు.

ప్రజా భాగస్వామ్యంతో అభివృద్ధి

ప్రజల భాగస్వామ్యం లేకుండా ఏ కార్యక్రమం విజయవంతం కాదని పేర్కొంటూ ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం ద్వారా గ్రామాలు, మండలాలు, మున్సిపల్ వార్డుల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజల అభీష్టం మేరకు అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.

ప్రజలు, ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని, భవిష్యత్తులో కూడా ప్రజల భాగస్వామ్యం మరింత పెరగాలని ఆకాంక్షించారు.

తెలంగాణ రైజింగ్--2047 ప్రభుత్వ విజన్

"మనసుంటే మార్గం ఉంటుంది" అనే నినాదాన్ని ప్రభుత్వం బలంగా విశ్వసిస్తోందని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస రెడ్డి తెలిపారు. ప్రభుత్వానికి విల్ ఉంది.. విజన్ ఉంది.. తెలంగాణ రైజింగ్--2047 తమ లక్ష్యమని, ఈ విజన్‌ను సాకారం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజల అండతో, మొక్కవోని గుండె ధైర్యంతో తెలంగాణను ప్రపంచ వేదికపై అగ్రగామిగా నిలబెట్టే వరకు విశ్రమించబోమని ఆయన స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి, పార్లమెంట్ సభ్యులకు, శాసనమండలి సభ్యులకు, శాసనసభ్యులకు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు, జిల్లా ప్రజలు, ప్రభుత్వ యంత్రాంగానికి, పాత్రికేయులకు ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

తదుపరి పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించారు.

అనంతరం ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులకు, సిబ్బందికి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందచేశారు. అనంతరం వివిధ శాఖల ద్వారా లబ్ధి దారులకు అసెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై సమాచార పౌర సంబంధాల శాఖ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్, డిఆర్డీఏ, సంక్షేమ, వ్యవసాయ, ఉద్యాన, వైద్య ఆరోగ్యశాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లు పరిశీలించారు. అనంతరం డా బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజాబాబు, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోహెడ ఏఈఓ శ్రీధర్ రెడ్డికి ఉత్తమ ఉద్యోగి గా పురస్కారం

**- మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా కోహెడ ఏఈఓ బేతి శ్రీధర్ రెడ్డికి 'ఉత్తమ ఉద్యోగి' అవార్డు**

కోహెడ విజన్ ఆంధ్ర ఆగస్టు15: కోహెడ మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖలో అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (ఏఈఓ)గా పనిచేస్తున్న బేతి శ్రీధర్ రెడ్డి ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్నారు. విధుల్లో ఆయన కనబరిచిన అంకితభావం,రైతులకు అందించిన విశేష సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం ఈ పురస్కారాన్ని ప్రకటించింది. ఒక ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా ఏఈఓ బేతి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ,మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఈ ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకోవడం అత్యంత సంతోషంగా ఉందన్నారు. ఈ పురస్కారం తనపై మరింత బాధ్యతను పెంచిందని,భవిష్యత్తులో రైతులకు మరిన్ని మెరుగైన సేవలు అందిస్తూ,ఉన్నత లక్ష్యాలను సాధించడానికి ఇది ఎంతో స్ఫూర్తినిస్తుందని ఆయన పేర్కొన్నారు. శ్రీధర్ రెడ్డి అవార్డు సాధించడం పట్ల తోటి అధికారులు,మండల రైతులు,ప్రజాప్రతినిధులు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటన వేళ బీజేపీ, బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్ట్

చౌటకూర్, ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర):- సంగారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో చౌటకూర్ మండలానికి చెందిన బీజేపీ, బీజేవైఎం నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా భద్రతా చర్యల్లో భాగంగానే ఈ అరెస్టులు చేసినట్లు సమాచారం. పోలీసుల చర్యపై బీజేపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడిచినా ప్రజాస్వామ్యంలో ప్రజల పక్షాన నిలిచి ప్రభుత్వాన్ని ప్రశ్నించే స్వేచ్ఛ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించినందుకు అరెస్టులు, నిర్బంధాలకు పాల్పడటం సరికాదని మండిపడ్డారు. అక్రమ కేసులు, ముందస్తు అరెస్టులతో ప్రతిపక్షాల గొంతు నొక్కలేరని నాయకులు హెచ్చరించారు. ప్రజా సమస్యలపై నిలదీయడం తమ ప్రాథమిక హక్కు అని, నిర్బంధాలు మానుకుని ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన/కార్యక్రమంలో నాయకులు బిజెపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ ముదిరాజ్, ప్రభు గౌడ్, గాండ్ల శీను, అభిలాష్, రాజు మాస్టర్, మంగలి రాము, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల పోరాటాల ఫలితమే స్వాతంత్ర వేడుకలు

**- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

బోథ్. ఆగస్టు 15. (విజన్ ఆంధ్ర) : ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితం గానే దేశానికి స్వాతంత్రం వచ్చిందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం బోథ్ నియోజక వర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సమాజంలో ఐక్యత, సోదరభావం, దేశభక్తి భావాలను మరింత పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. బోథ్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# కాలేజీకి వెళ్లాలంటే లిఫ్ట్ అడగడం లేదా నడుచుకుంటూ వెళ్లడమే

**- మూడు కిలోమీటర్ల దూరంలో పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ కళాశాల**

**- విద్యార్థులకు రవాణా కల్పించడంలో అధికారుల నిర్లక్ష్యం**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగష్టు 15 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణం లోని ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ కళాశాలలకు రవాణా సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు, నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. రవాణా శాఖ మంత్రి ఇలాకాలోనే విద్యార్థులకు రవాణా కరువు,ఇంజనీరింగ్ మరియు పాలిటెక్నిక్ విద్యార్థులకు తిప్పలు తప్పడంలేదు. మంత్రి స్పందించాలని కోరుతున్నారు. విద్యార్థులు వచ్చిపోయే వాహనాలకు లిఫ్ట్ అడగడం తప్ప వారికి సరైన టైంలో బస్సులు ఉండటం లేదు.కేవలం ఒక ట్రిప్పు రెండు ట్రిప్పులు కాదు విద్యార్థినీ విద్యార్థుల టైమ్ యందు దాదాపు రెండు మూడు ట్రిప్పుల బస్సులు నడపాలని కోరుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం కూడా స్పష్టంగా కనబడుతుందని,ఆటోలో కిక్కిరిసి విద్యార్థిని విద్యార్థులు ప్రయాణం చేస్తున్నారు. కొందరికి నడకదారే శరణ్యం అవుతుంది. ఈ సందర్భంగా హుస్నాబాద్ పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలోని గాంధీనగర్ వద్ద ఇంజనీరింగ్,పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేశారు కానీ విద్యార్థుల రవాణాను మాత్రం అధికారులు మరిచారు. ప్రతిరోజు విద్యార్థులు కాలేజీకి వెళ్లాలంటే అక్కన్నపేట చౌరస్తా వద్ద లిఫ్ట్ అడగడం లేదా ఆటోలలో వెళ్లడం ఏమి దొరకకపోతే నడుచుకుంటూ వెళ్లడం జరుగుతుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పిస్తామని బస్సును ఏర్పాటు చేసినప్పటికీ అది మున్నాళ్ళ ముచ్చటగానే మిగిలిపోయింది విద్యార్థుల బాధలను పట్టించుకునే వారి కరువయ్యారని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలని కాలేజీకి సమయానికి బస్సులు ఏర్పాటు చేయాలని, స్థానిక మంత్రి సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

# స్వాతంత్ర్య స్ఫూర్తితో మనందరం ముందుకు సాగుదాం

**--స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.**

**-తాండూర్ లో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**

**--జాతీయ జెండాను ఆవిష్కరించి...**

**- విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే**



తాండూరు ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర) స్వతంత్ర స్ఫూర్తితో మనమందరం ముందుకు సాగాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ, తాండూరు ప్రజలకు ఎమ్మెల్యే స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చక్కటి ప్రదర్శనలతో అలరించిన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించి, వారి ప్రతిభను ప్రశంసించారు. అదేవిధంగా విద్యార్థులందరూ చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడల్లోనూ ప్రతిభ కనబరుస్తూ, అన్ని రంగాల్లో రాణించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజబాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ నాగరం మల్లేశం, సర్ కన్వీనర్ పురుషోత్తం రావు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఆర్డీఓ అనిత, మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డి, తహసీల్దార్ తారాసింగ్, ఎంఈఓ హిందూ ప్రియా గార్లతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, పట్టణంలోని పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



లక్షెట్టిపేట ఆగష్టు, 15 (విజన్ ఆంధ్ర ) ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ భవన్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా బోనగిరి కుమార్, ప్రధాన కార్యదర్శిగా దూడ సందీప్ కుమార్, గౌరవ అధ్యక్షులుగా చీకటి తిరుపతి, కోశాధికారిగా వొజ్జల(చింతల) శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా బోనగిరి మహేష్, ఉపాధ్యక్షులుగా కొండజీ శ్రీనివాస్, బోరె రమేష్, ప్రధాన సలహాదారులుగా నేరెళ్ల లక్ష్మీ రాజం, సలహాదారులుగా మల్యాల సంతోష్, పిట్టల రాకేష్, ప్రచార కార్యదర్శిగా చీకటి సాయి కిరణ్ లను ఎన్నుకున్నారు. 2026 నుంచి 2028 వరకు నూతనంగా ఎన్నికైన ఈ కార్యవర్గానికి పలువురు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోనగిరి కుమార్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో పని చేసే పాత్రికేయులు తమ జీవితంలో ఎదురయ్యే కష్ట, నష్టాలకు బెదిరిపోవద్దన్నారు. మహాత్మ గాంధీ చెప్పినట్లు సేవా గుణంతో పాత్రికేయులుగా పని చేయాలని నూతన కమిటీకి, సభ్యులకు సూచించారు. సమాజం కోసం పని చేసే క్రమంలో ఎన్నో రకాల ఇబ్బందులుంటాయని తెలిపారు. పాత్రికేయునిగా మన వంతు కర్తవ్యం నిర్వర్తిస్తే సమాజ సేవ చేసినట్లేనని మార్గ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు తిరుపతి, ప్రసాద్, శ్రీనివాస్,రాజశేఖర్, నారాయణ తదితరులున్నారు.

# సుల్తాన్‌పూర్‌లో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

చౌటకూర్, ఆగస్టు 15: సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం పరిధిలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గీతా రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండాకు వందనం చేశారు. అనంతరం గ్రామ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ గీతా రమేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది చేసిన త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని, గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు.

గ్రామంలో జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. దేశ సమైక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేష్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ జంబి హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు బుక్కుల పంపిణీ

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా ఆగస్టు 15 ( విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ పట్టణ కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జంబి హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించి విద్యార్థులకు పండ్లు స్వీట్లతో పాటు నోట్ బుక్కులు పెన్నులు పంపిణీ చేశారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి కులకర్ణి రఘునాథ్ కమిటీ ధర్మ కర్తలు రేగుల సత్యనారాయణ దొండ రమణ జింగిడి భోజన్న నూతల నారాయణ చిట్యాల నవీన్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి

**- సర్పంచ్ ముత్తంగి లావణ్యరాజశేఖర్**

**- ఈర్లపల్లిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

చేవెళ్ల, ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర): స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, దేశ అభివృద్ధిలో యువత, విద్యార్థులు భాగస్వాములు కావాలని గ్రామ సర్పంచ్ ముత్తంగి లావణ్యరాజశేఖర్ అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముత్తంగి లావణ్యరాజశేఖర్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం విద్యార్థులు, గ్రామస్తులు జాతీయ గీతం ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు. జాతీయ జెండా విశిష్టతను, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని సర్పంచ్ అన్నారు. యువత, విద్యార్థులు విద్యలో రాణిస్తూ దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ ఐక్యంగా సహకరించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో దేశభక్తి, జాతీయ భావాలను మరింత పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

కుకునూరుపల్లి, ఆగస్టు 15,విజన్ ఆంధ్ర : కుకునూరుపల్లి మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆటో యూనియన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు భూరమైన వెంకటేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసంప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు, డ్రైవర్లు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# చౌటకూర్‌లో ఘనంగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

చౌటకూర్, ఆగస్టు 15: సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు గారెల నరసింహులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ, 1947లో బ్రిటిష్ పాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, దేశ స్వేచ్ఛ కోసం ప్రాణాలర్పించిన సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పేర్కొన్నారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా దేశ ప్రగతికి, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు ,స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు మండల అధికారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు..

భూపాలపల్లి జిల్లా ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర ) జిల్లా కేంద్రంలోని, బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి మరియు వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ ఒ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, జాతీయ గీతం ఆలపించారు. అనంతరం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 28వార్డు ఎండీ క్వార్టర్స్ నందు నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ…జిల్లా వ్యాప్తంగా ఎంతో పండుగ వాతావరణం జరుపుకున్నటువంటి భూపాలపల్లి ప్రజలకు, తెలంగాణ సమాజానికి, భారత ప్రజలందరికీస్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు. ఈ రోజు భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందంటే అది ఎంతో మంది పోరాటాల ఫలితం. బ్రిటిష్ వాళ్లు భారతదేశానికి వ్యాపార నిమిత్తం వచ్చి, మనకు ఉండేటువంటి సంపదలను,మనకు ఉ ఁడేటువంటి దాదాపు 500 సంస్థానాలుగా విడిపోయి పరిపాలన చేస్తా ఉంటే, మనలో ఉండేట్టువంటి అనైక్యతను ఆసరాగా చేసుకుని, వ్యాపార నిమిత్తం ఈస్ట్ ఇండియా కంపెనీ పేరు మీద భారతదేశంలో అడుగుపెట్టినట్టు వంటి బ్రిటిష్ సామ్రాజ్యవాదం దాదాపు 250 సంవత్సరాలు ఈ దేశాన్ని బానిసలుగా పరిపాలన చేసింది. ఈ దేశంలో ఉండేట్టువంటి మనందరం కూడా ఆత్మగౌరవంతో జీవించాలి, స్వయంపాలన మనకు కావాలి,మన పరిపాలన మనం చేసుకోవాలి అనే ఒక నినాదంతోటి ఆనాడు కొందరు హింస వైపు, కొందరు అహింస వైపు పోయినా, ఈ దేశానికి అహింస మార్గం ద్వారానే దేశానికి స్వాతంత్రం వస్తదని మహాత్మా గాంధీ గారి నాయకత్వంలో ఉద్యమాలను ఉధృతం చేశారు. ఆనాడు అహింస మార్గాన్ని ఎలా ఎదుర్కోవాలో పాలుపోని బ్రిటిష్ సామ్రాజ్యవాదులు చివరికి 1947 ఆగస్టు 15 నాడు దేశానికి స్వాతంత్రం ఇచ్చి, ఇక్కడ నుంచి వెళ్లిపోవడం జరిగింది. 80వ సంవత్సరంలో అడుగుపెడతా ఉన్న మన భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి, 80 ఏళ్లల్లో భారతదేశం ఒకనాడు తినడానికి తిండి లేక, చదువుకోవడానికి పాఠశాల లేక,హాస్పిటల్ లేక, ప్రాజెక్టులు లేక,కరెంటు లేక, ఎంతో ఇబ్బంది పడ్డ పరిస్థితుల నుంచి, మన భారత మొదటి ప్రధాని పండిత్ జవహర్లాల్ నెహ్రూ గారు ఈ దేశంలో మొదటి పంచవర్ష ప్రణాళికలు పెట్టి, దేశానికి ఒక బలమైనటువంటి పునాది వేసి, ముందుకు తీసుకురావడం జరిగింది. తర్వాత భారతదేశం ఈ రోజు ప్రపంచంలో బాగా అభివృద్ధి చెందిన దేశాలతో ప్రతిరంగంలో కూడా ఏ సవాలు విసిరితే, ఆ సవాలుకు సై అంటు సగర్వంగా చెప్పుకునే పరిస్థితి. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది,కానీ ఈ రోజు ఏం జరుగుతా ఉన్నది దేశంలో..? ఈ రోజు యువత అంతా కూడా తీవ్రమైనట్టువంటి అసంతృప్తిలో ఉన్నది. మొన్న ఒక చిన్న కార్యక్రమం,ఆ రోజు ఎవరో ఒక కాక్రోచ్ అని యువతను ఉద్దేశించి మాట్లాడితే,యువత అంతా కూడా ఒకసారి తిరుగుబాటు చేసి,ఈ రోజు ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీలను బలహీనపరిచి, రాజ్యం ఏలొచ్చు అనుకునేటువంటి పాలకులకు ప్రజలు పార్టీలు బలహీనపడొచ్చు,కానీ ప్రజలే ప్రతిపక్షం అవుతారని నిరూపించారు. ఈ రాష్ట్రంలో కూడా ఏ రకమైనటువంటి పరిపాలన సాగుతా ఉన్నది..? ఈ రాష్ట్రంలో ఉండేటువంటి పాలకులు ఏ రకంగా వ్యవహారం చేస్తా ఉన్నారో చూస్తా ఉన్నాం.

ఒక పక్క వాతావరణ శాస్త్రజ్ఞులందరూ కూడా ఈ రాష్ట్రంలో ఎలినో ప్రభావం చేత వర్షాలు తక్కువగా ఉంటాయి, జాగ్రత్తలు పడమని హెచ్చరిక చేసినా, పక్కనే గోదావరి పారుతూ లక్షల టీఎంసిల నీళ్లు సముద్రంలో కలుస్తున్న, ముందుచూపు లేనట్టువంటి పాలకుల యొక్క దుస్థితి వల్ల,తెలంగాణ ఈ రోజు అంధకారం వైపు,కరువు ఛాయలు అలుముకునే స్థాయికి రావడం జరిగింది. కాబట్టి మనందరం కూడా పాలకులకు సద్బుద్ధి రావాలని, మంచి మాటలు, మంచి ఆలోచన రావాలని కోరుతున్నాం.

ఎలాంటి బేషజాలకు తావు లేకుండా మరి పరిపాలన చేస్తామని రాజ్యాంగం మీద ప్రమాణం చేస్తారు. కానీ ఈ రోజు ఈనాటి ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కూడా పాలన మీద దృష్టి పెట్టకుండా, గత పాలకులు గత పాలకులని చెప్పి తప్పించుకోవడానికే పని చేస్తా ఉన్నారు. ఇప్పటికైనా ఈ పాలకుడికి బుద్ధి రావాలని, మంచి ఆలోచన రావాలని, ఆనాడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ కూడా అమలు చేయాలని, గతంలో కెసిఆర్ గారి నాయకత్వంలో వద్దటువంటి పునాదుల మీద ఇంకింత బలమైనటువంటి తెలంగాణ రాష్ట్రంగా అవతరించాలని కోరుకుంటున్నాం.

కానీ ఈ రోజు ప్రతి విషయంలో కూడా తీవ్రమైనటువంటి అసంతృప్తి, మరి యువకుల్లో కావచ్చు, వ్యవసాయం చేసేటువంటి వ్యవసాయ రంగ రైతాంగంలో కావచ్చు, ఈ రోజు మహిళల్లో కావచ్చు, విద్యార్థుల్లో కావచ్చు, ఆఖరికి ఫోర్త్ ఎస్టేట్ గా చెప్పబడేటువంటి మీడియా రంగం కావచ్చు, అందరి మీద కూడా ఆంక్షలు పెడుతూ ఈ రోజు పరిపాలన చేస్తా ఉన్నారు. ఈ రోజు మనందరం కూడా ఒక్కసారి ఆలోచన చేయాల్సినటువంటి అవసరం ఉంది. భూపాలపల్లి ఈ రోజు ఒక చిన్న గ్రామ పంచాయతీ నుంచి కెసిఆర్ గారి నాయకత్వంలో జిల్లాల యొక్క పునర్వ్యవస్థీకరణ ద్వారా, ఈ రోజు భూపాలపల్లి మారుమూల ప్రాంతం ఒక జిల్లా కేంద్రం కాగలిగింది.

కాబట్టి ఇప్పటికైనా పాలకులందరూ కూడా ఆలోచన చేయండి, కెసిఆర్ గారిని విమర్శించడం కాదు, మీలో మీ యొక్క ఆలోచనలో మార్పు రావాలి. ప్రజలు ఏం కోరుకుంటున్నారు? ప్రజల యొక్క ఆకాంక్ష ఏమున్నది? యువత ఏమి కోరుకుంటుంది? వాటిపై పని చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ…మనమందరం కూడా ప్రధాన ప్రతిపక్ష నాయకులుగా ఈ భూపాలపల్లి నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పాటు పడుతూ, బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడే వరకు పోరాడుదామని తెలియచేస్తూ అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# పంచలింగాలలో విద్యార్థులకు ఉచితంగా షూస్ పంపిణీ

మర్పల్లి, ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర) : మర్పల్లి మండలంలోని పంచలింగాల గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉచితంగా షూస్ పంపిణీ చేశారు. మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, ఎస్‌కేఆర్ ట్రస్టు చైర్మన్ కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులందరికీ షూస్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక నాయకులు విద్యార్థులకు అందజేశారు. శనివారం 15వ ఆగస్టు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఉచితంగా షూస్ పంపిణీ చేయడం అభినందనీయమని స్థానిక నాయకులు పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



లక్షెట్టిపేట ఆగష్టు,15 (విజన్ ఆంధ్ర ) మున్సిపాలిటీతో పాటు పలు గ్రామాల్లో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు పట్టణంలోని జాతీయ నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. న్యాయస్థానంలో న్యాయమూర్తి సాయికిరణ్ కాసమళ్ళ జెండా ఎగరవేసి వందనం చేశారు, పోలీస్ స్టేషన్లో సిఐ రమణమూర్తి, మున్సిపాలిటీలో చైర్ పర్సన్ దొంత అంజలి,బీ ఆర్ ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులుతమ కార్యాలయాల్లో, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం భూమక్క, వ్యవసాయాధికారి కార్యాలయంలో ఏ ఓ శ్రీకాంత్, ఎంపీడీఓ కార్యాలయంలో మధుసూదన్, ఎంఈఓ శైలజ, ఐక్య వ్యాపార సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు మైలారపు సుధాకర్,పలు గ్రామాల్లో సర్పంచ్‌లు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయులు జెండా ఎగురవేసి వందనం చేశారు. డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సంతోష్ మహాత్మ జెండా ఎగురవేసి వందనం చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దిలీప్ కుమార్ జెండా ఎగురవేసి వందనం చేశారు. ప్రెస్ క్లబ్‌లో అధ్యక్షులు బోనగిరి కుమార్ జెండా ఎగురవేసి వందనం చేశారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు,సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్స వేడుకలు

**- జాతీయ జెండా ఆవిష్కరణ**

మందమర్రి, ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర) : మండల కేంద్రంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో మూడు రంగుల జాతీయ జెండాను ఆవిష్కరించారు. మందమర్రి మండల కార్యాలయంలో తహసిల్దార్ సతీష్ కుమార్ శర్మ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. సింగరేణి జీఎం కార్యాలయంలో జనరల్ మేనేజర్ రాధాకృష్ణ మూడు రంగుల జెండాను ఎగురవేశారు. మందమర్రి,రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లలో ఆయా ఎస్సైలు గోపతి నరేష్,జాడి శ్రీధర్ జెండాను ఆవిష్కరించారు. అలాగే క్యాతన్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణతో కలిసి చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేశారు.

# మహనీయుల త్యాగాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలి

**- సర్పంచ్ తిప్పని మాధవిరాంరెడ్డి**

**- రేగడిఘనాపూర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

చేవెళ్ల, ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర): స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని సర్పంచ్ తిప్పని మాధవిరాంరెడ్డి అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని రేగడిఘనాపూర్ గ్రామంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తిప్పని మాధవిరాంరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం విద్యార్థులు, గ్రామస్తులు జాతీయ గీతాన్ని ఆలపించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల సేవలు చిరస్మరణీయమని సర్పంచ్ అన్నారు. వారి ఆశయాలను నేటి తరానికి తెలియజేస్తూ దేశభక్తి, జాతీయ భావాలను పెంపొందించాలని సూచించారు. యువత, విద్యార్థులు విద్యలో రాణించడంతో పాటు దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఐక్యతను కాపాడుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలంతా సహకరించాలని కోరారు. వేడుకల్లో విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు ప్రజల ఆరోగ్యానికై వినాయక ఆసుపత్రి మరో అడుగు..

**-బీఆర్ఎస్ నాయకులు విఠల్ రెడ్డి జన్మదినం సందర్భంగా హాస్పిటల్‌లో హెల్త్ కార్డు ప్రారంభం.**

**-కుటుంబంలోని ఐదుగురికి ఉచిత కన్సల్టేషన్.. వైద్య పరీక్షల్లో ప్రత్యేక రాయితీలు.**

**-తాండూర్ ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి: పంజుగుల విఠల్ రెడ్డి**



తాండూరు ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర) స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పంజుగుల విఠల్ రెడ్డి జన్మదినం సందర్భంగా తాండూర్ పట్టణంలోని వినాయక హాస్పిటల్‌లో కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక హెల్త్ కార్డును పంజుగుల విఠల్ రెడ్డి, తాండూర్ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీశైల్ రెడ్డి పంజుగుల ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సిబ్బంది కేక్ కట్ చేసి విఠల్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పంజుగుల విఠల్ రెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య దినోత్సవం, నా జన్మదినం సందర్భంగా వినాయక ఆసుపత్రి నిర్వాహకులు నా చేతుల మీదుగా ప్రజలకు ఉపయోగపడే హెల్త్ కార్డును ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తాండూర్ ప్రజలకు అందుబాటులో ఉండే ఈ ఆరోగ్య సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. ఈ సందర్భంగా శ్రీశైల్ రెడ్డి పంజుగుల మాట్లాడుతూ.. హెల్త్ కార్డు ద్వారా కుటుంబంలోని ఐదుగురు సభ్యులకు ఉచిత వైద్య కన్సల్టేషన్, ల్యాబ్ సేవల్లో 20% డిస్కౌంట్, ఎక్స్‌రే సేవల్లో 0% డిస్కౌంట్, ఫార్మసీలో 10% డిస్కౌంట్ అందిస్తున్నట్లు హాస్పిటల్ నిర్వాహకులు తెలిపారు. తాండూర్ ప్రజలు ఈ ఆరోగ్య సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి ఉపయోగపడే కార్యక్రమాలను ప్రోత్సహించడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సి ఓ వర్మ ప్రశాంతి, కౌన్సిలర్ సురేష్ నాయక్, తాండూర్ నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండల నాయకులు, పలువురు కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ నవోదయ యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షుడిగా యెర్రగుడ్ల సత్యమూర్తి యాదవ్**



బోడుప్పల్,ఆగస్ట్ 15(విజన్ ఆంధ్ర) : బోడుప్పల్‌లోని నవోదయ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం ముఖ్య సలహాదారులుగా ఎల్లగోని బాలరాజ్ గౌడ్, మంద సంజీవ రెడ్డి, దొంతి కృష్ణారావు ముదిరాజ్, చంద్రగోని నరహరి గౌడ్, ఎనుగు లక్ష్మయ్య, ఎల్లగోని శ్రీ హరి గౌడ్, మన్నె ప్రభాకర్ రెడ్డి,అధ్యక్షుడిగా యెర్రగుడ్ల సత్యమూర్తి యాదవ్, ఉపాధ్యక్షులుగా రాసాల రమేష్ యాదవ్, బోయిన నాగేశ్వర్ రావు, తోటకూర సురేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా సామల బాల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా దొంతి భాస్కర్ రావు, దేవరకొండ శ్రీనివాస్ చారి, కోశాధికారిగా యెరసాని వెంకటేష్ యాదవ్, ఉప కోశాధికారిగా కీసర అరవింద్, ఆర్గనైజర్లుగా వల్లపు వెంకటేష్ యాదవ్, కె. శ్రీధర్, దేవరకొండ కళ్యాణ్,క్రీడా, సాంస్కృతిక కార్యదర్శులుగా దేశెట్ల శ్రీనివాస్ యాదవ్, ఎల్లగోని శివ కుమార్,కార్యవర్గ సభ్యులుగా బోయిన సతీష్, దేవరకొండ అఖిల్ చారి, బోయిన అనుష్ కుమార్, రాసాల వేణు యాదవ్, మన్నె దేవేందర్ రెడ్డి, దేవరకొండ చందు, సాయి, ఎం. అజయ్, దేవరకొండ విశాల్ చారిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధితో పాటు యువతలో క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించడం, సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు నూతన కమిటీ కృషి చేయనుంది.

# మహిళల పేరు మీదనే స్మార్ట్ రేషన్ కార్డులు:

జిల్లా కలెక్టర్ మన చౌదరి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : ప్రజలకు సులభతరమైన స్మార్ట్ రేషన్ కార్డ్ ఫిజికల్ గానే కాకుండా, డిజిటల్ గా కూడా ఇంట్లో ఉన్న మహిళల పేరు మీదనే అందించాలన్నదే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. శనివారం శామీర్ పేట్ మండలంలోని అంతాయి పల్లిలోని ఎస్ ఎన్ ఆర్ వేద్ కన్వెన్షన్ హాల్ లో జిల్లా సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ మను చౌదరి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం మొదలుపెట్టి సంక్షేమ పథకాలన్నీ కూడా ప్రజలకి అందాలి, చేరువ కావాలి అన్న ఒక ఆలోచన చేసినప్పుడు ప్రతి ఒక్క గ్రామంలో, ప్రతి ఒక్క మున్సిపాలిటీలో ప్రజల దగ్గర నుంచి వారు ఏ ఏ స్కీమ్ లో లబ్ధి కోరుతున్నారనే విషయాన్ని తెలుసుకొని, అందుకనుగుణంగా వారి కోసం సంక్షేమ పథకాల రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో, ప్రతి మున్సిపాలిటీ వార్డు స్థాయిలో గ్రామసభలు, వార్డు సభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులందరికి లబ్ధి చేకూర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జిల్లాలో సుమారు ప్రతి నెల 14 నుంచి 15 వేల టన్నుల సన్న బియ్యం ప్రజలకు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ చైర్మన్ నర్సింహులు యాదవ్, గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీఏ కమిటీ సభ్యులు జైపాల్ రెడ్డి, టిజిఎల్డిఎ చైర్మన్ చరణ్ కౌశిక్, ఎల్లంపేట్, అలియాబాద్, మూడుచింతలపల్లిల మున్సిపల్ చైర్మన్లు, కీసర ఆర్టిఓ వెంకట్ రెడ్డి, తహసీల్దార్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అద్భుత కరాటే ప్రదర్శన



కొత్తకోట ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర) : కొత్తకోట: పట్టణ కేంద్రం ని ప్రభుత్వ బాలికలా ఉన్నత పాఠశాల లో 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గాడ్స్ ఆన్ వారియర్స్ షో తో ఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థినిలు శిక్షణ తీసుకొని పలు విన్యాసా లు టైల్స్ బ్రిక్ డబుల్ నాన్చుక్ చేయడం మరెన్నో అద్భుత విన్యాసాలు చేసి పలువురిని ఆకర్షించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల హెచ్ఎం నిర్మల దేవి కరాటే ప్రదర్శనలో అలరించిన విద్యార్థినిలను అభినంది స్తూ శిక్షణ ఇచ్చినటువంటి కరాటే మాస్టర్ అబ్దుల్ నబీని ప్రత్యేకంగా అభినందించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ మాస్టర్స్ జి హరీష్ యాదవ్,జాఫర్, సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

# మల్హార్ లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పమల్హార్, ఆగస్టు 15 విజన్ ఆంధ్ర : మల్హార్‌రావు మండల వ్యాప్తంగా శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలను ఆవిష్కరించి, స్వతంత్ర సమరయోధుల పోరాటాలను, త్యాగాలను స్మరించుకున్నారు. మండల కేంద్రమైన తాడిచర్ల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె. రవి కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించగా, కొయ్యూరు ఎస్ఐ మహేందర్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో పతాకావిష్కరణ నిర్వహించారు. తాడిచర్ల పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ ఇప్ప మొండయ్య మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ మల్హార్ రావు, సర్పంచ్‌లు, పీఏసీఎస్ డైరెక్టర్లు, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, హమాలీ కార్మిక సంఘాలు, ప్రభుత్వ ఆసుపత్రి, జూనియర్ కళాశాల, పాఠశాలల్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు జంగిడి శ్రీనివాస్, కొండ రాజమ్మ, బండారి నర్సింగం, గడ్డం క్రాంతి, మేకల రాజయ్య, ఉప సర్పంచులు బొబ్బిలి రాజు, తాళ్ల రవీందర్, సవేందర్ ఆయా పాఠశాలల విద్యార్థులు, సిబ్బంది మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీశైలం పద్మశాలి సత్రంలో ఉచిత వైద్య శిబిరం

### 17 ఏళ్లుగా యాత్రికులకు డా. చిలువేరు శ్రీనివాసులు వైద్య సేవలు

చారకొండ,ఆగస్టు15( విజన్ ఆంధ్ర)శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వచ్చే యాత్రికుల సౌకర్యార్థం శ్రీశైలం పద్మశాలి సత్రంలో శనివారం ఉ చిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.చారకొండకు చెందిన వైద్యులు డా.చిలువేరు శ్రీనివాసులు తన తల్లిదండ్రులు కీ.శే. చిలువేరు మల్లప్ప, మల్లమ్మ గార్ల జ్ఞాపకార్థం ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

శిబిరాన్ని పద్మశాలి సత్రం అధ్యక్షులు శ్రీ జేరపు చంద్రశేఖర్ ప్రారంభించారు.గత 17 సంవత్సరాలుగా శ్రీశైలానికి వచ్చే భక్తులకు డా.చిలువేరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్లు శ్రీ సత్యం, శ్రీ అశోక్,శ్రీ మనోజ్‌కుమార్,సాయి వినిత తదితరులు యాత్రికులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు.వైద్య శిబిరానికి వచ్చిన యాత్రికులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సత్రం మేనేజర్ ఏల్పుల కృష్ణ,అసిస్టెంట్ మేనేజర్ జి. గోవిందరాజు,సత్ర సిబ్బంది పి.వి.గిరిధర్,నాగార్జున తదితరులు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. శ్రీశైలం పద్మశాలి సత్రంలో నిర్వహిస్తున్న ఈ ఉచిత వైద్య శిబిరం తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని యాత్రికులు తెలిపారు.రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి శ్రీశైలానికి వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వారు కోరారు.

# ఘనంగా బీఆర్ఎస్ నాయకులు విఠల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు.

**-ప్రజా సేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించిన బీఆర్ఎస్ శ్రేణులు**

**-పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి.. స్వీట్లు పంపిణీ.**

**-విఠల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ నాయకులు**

తాండూరు ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర) బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పంజుగుల విఠల్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం తాండూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకుని విఠల్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జన్మదిన వేడుకల సందర్భంగా క్యాంపు కార్యాలయం



సందడిగా మారగా, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విఠల్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, మండల నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మహిళా నాయకులు, పలువురు పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మండల తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండాకు ఘన వందనం..స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్మరణ**

చారకొండ,ఆగస్టు 15(విజన్ ఆంధ్ర) : చారకొండ మండల తహసీల్దార్ కార్యాలయంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ ఉమా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో అధికారులు,కార్యాలయ సిబ్బంది పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు.

ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. వారి పోరాట స్ఫూర్తి,దేశభక్తి, త్యాగాలు నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.

భారతదేశం స్వాతంత్ర్యం సాధించి 79 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా దేశ ఐక్యత,సమగ్రత,ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని ఈ సందర్భంగా గుర్తుచేశారు.స్వాతంత్ర్యం కేవలం హక్కులను అనుభవించడమే కాకుండా,దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాల్సిన అవసరాన్ని తెలియజేస్తుందని పేర్కొన్నారు.

జాతీయ జెండా మన దేశ గౌరవానికి,స్వాతంత్ర్యానికి ప్రతీక అని,దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయులను ఎల్లప్పుడూ స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

దేశభక్తి,జాతీయ ఐక్యత, ప్రజాస్వామ్య స్ఫూర్తితో ముందుకు సాగుతూ అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఉప తాసిల్దార్ రావుఫ్,ఆర్ఐలు భరత్,సుజాత,జూనియర్ అసిస్టెంట్ శివకృష్ణ,

గ్రామ పరిపాలన అధికారులు రాజు,శంకర్,అంజి,వందన,స ర్వేయర్ అనూష,పార్వతమ్మ, ఝాన్సీ,పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు జన్మదిన వేడుకలు

లక్షెట్టిపేట ఆగస్టు, 15 (విజన్ ఆంధ్ర ) ఘనంగా మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు జన్మదిన వేడుకలు శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మండల బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ లు కేతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తిప్పని లింగన్న, మండల అధ్యక్షులు చుంచు చిన్నయ్య, కౌన్సిలర్లు పెట్టం తిరుపతి, జమున కుమార్, ఓరగంటి శ్రీకాంత్, మారిశెట్టి సుమన్, మోట పలుకుల శ్రీనివాస్, షేక్ చాంద్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

అందోల్ ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లా అల్లాదుర్గంలో ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండా కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద పోలీసు శాఖ ఆధ్వర్యంలో గౌరవ వందనం స్వీకరించిన తహసిల్దార్ మల్లయ్య ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సహారిక ఐకెపి ఎపిఎం రుక్మిణి ఆయా శాఖ అధికారులు ఘనంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.

# చౌటకూర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

చౌటకూర్, ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర) : చౌటకూర్ మండల కేంద్రంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం, ఎంపీడీవో, తహసీల్దార్, విద్యుత్ శాఖ, పశువైద్యాధికారి కార్యాలయాలతో పాటు ఆయుర్వేద వైద్య కేంద్రం, రైతు వేదిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తదితర ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

అన్ని వర్గాల ప్రజలు, యువజన, ప్రజా సంఘాల నాయకులు కులమతాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చి జాతీయ జెండాకు వందనం సమర్పించి తమ దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పార్కుల రామ్‌రెడ్డి, తహసీల్దార్ నామాల కిష్టయ్య, ఎంపీడీవో శంకర్, ఎంఈవో అనురాధ, ఎంపీవో సువర్ణ, డిప్యూటీ తహసీల్దార్ అనుదీప్, ఆర్ఐ ప్రమోద్ కుమార్, ఎంపీపీ పాఠశాల హెచ్ఎం సుభాష్ బాబు, జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మోహన్ రెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి సందీప్ గౌడ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఉత్తమ అవార్డుతో మోమిన్‌పేట్ ఎక్సైజ్ ఎస్ఐ రేణుక

మర్పల్లి, ఆగష్టు 15 (విజన్ ఆంధ్ర):మోమిన్‌పేట్ ఎక్సైజ్ కార్యాలయంలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రేణుకకు ఉత్తమ సేవా అవార్డు లభించింది. శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా ఎస్పీ స్నేహమేరా, చేతుల మీదుగా ఆమె అవార్డును అందుకున్నారు. ఎక్సైజ్ శాఖలో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచినందుకు రేణుకను ఉత్తమ సేవా అవార్డుకు ఎంపిక చేశారు. తన సేవలను గుర్తించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఎస్ఐ రేణుక తెలిపారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ విధులను అంకితభావంతో నిర్వహిస్తానని ఆమె పేర్కొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ అవార్డు అందుకున్న ఏ ఈ అప్పలనాయుడు.

నాగర్ కర్నూల్ జిల్లా (విజన్ ఆంధ్ర) ఆగస్టు 15 శనివారం : నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని లింగాల మండల కరెంట్ డిపార్ట్మెంట్ లో ఏఈగా ఉప్పునుంతల మండల ఇన్చార్జిగా పనిచేస్తున్న అప్పలనాయుడు, ఎండా-వాన, రాత్రి-పగలు తేడా లేకుండా సామాన్య ప్రజలకు రైతులకు అందుబాటులో ఉండి, రైతుల కష్టాలను అర్థం చేసుకొని పనిచేసినందుకు గుర్తింపుగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఏఈ అవార్డు దక్కడం ఆనందంగా ఉందని తోటి ఉద్యోగులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.మీ సేవలు మరిన్ని విజయాలకు మార్గదర్శకం కావాలనికోరుకుంటున్నాము అని అన్నారు. ఈ సందర్భంగా ఏఈ అప్పలనాయుడు మాట్లాడుతూ... ఈ అవార్డు నాకు రావడం ఎంతో ఆనందంగా ఉందని, ఎల్లప్పుడూ ఇలాగే కష్టపడి అంకితభావం పని చేస్తానని
తెలిపారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గోపాల్ పేట్ ఆగస్టు 15 ( విజన్ ఆంధ్ర ) : గోపాల్‌పేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ ఐక్యత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ డిపార్ట్‌మెంట్ జనరల్ సెక్రటరీ కొంకి వెంకటేష్, ఉమ్మడి గోపాల్‌పేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మందా సత్యశీలారెడ్డి, వనపర్తి జిల్లా కార్యవర్గ సభ్యులు శివన్న, కేతపల్లి వెంకటయ్య, కర్రోళ్ల శ్రీరాములు, మాజీ ఎంపీపీ శేఖర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎండీ బాలపీరు, వార్డు సభ్యులు శాంతయ్య, మాజీ ఎంపీటీసీ మేస్త్రీ బాలయ్య, గంట వెంకటరెడ్డి,సురేష్ కృష్ణయ్య, కొంకలి వెంకటేష్, నాగరాజు, గుంటి సురేందర్, వనపర్తి జిల్లా టీపీసీసీ మీడియా అండ్ పబ్లిసిటీ కోఆర్డినేటర్ మునిగళ్ల ప్రవీణ్ కుమార్, కవేల రాములు,పర్వతాలు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ జెండాకు అవమానం

## అందోల్ నియోజకవర్గం, చౌటకూర్ మండల కేంద్రము బస్తీ ధవాఖానతో పాటు మరో నాలుగు అంగన్వాడి లో జెండా ఆవిష్కరణ జరగలేదు



సంగారెడ్డి డెస్క్ విజన్ ఆంధ్ర ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండా ఆవిష్కరణ సందర్భంగా టేక్మాల్‌లో అపశ్రుతి చోటుచేసుకుంది. జెండాను తిరగేసి ఎక్కించడంతో పలువురు స్థానికులు అసహనం వ్యక్తం చేశారు.కాగా చౌటకుర్ మండల కేంద్రము లో ఐదు సెంటర్లు ఉండగా ఒక సెంటర్లో తప్ప నాలుగు అంగన్వాడి కేంద్రాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ జరగలేదు దీంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు
టేక్మాల్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించే సమయంలో జెండా సక్రమంగా లేకపోవడంతో అక్కడున్న వారు తీవ్రంగా స్పందించారు. జాతీయ జెండా విషయంలో కనీస జాగ్రత్తలు పాటించకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.
గ్రామ కార్యదర్శి రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా ఈ ఘటన చోటుచేసుకోవడంపై పలువురు కార్యదర్శిపై కూడా మండిపడ్డారు. జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొన్నారు. జాతీయ జెండాకు తగిన గౌరవం ఇవ్వాలని, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సర్పంచి వివరణ

జాతీయ జెండా సిబ్బంది పొరపాటు వల్లనే జరిగిందని సర్పంచ్ సుధాకర్ మీడియాకు వివరించారు జాతీయ జెండాను గౌరవించడం అందరి బాధ్యత అని తెలిపారు ఇలాంటి ఘటన మరోసారి జరగకుండా ముందస్తు జాగ్రత్త పడతామని తెలిపారు

# త్రివర్ణ పతాకం రెపరెప... తెలంగాణ భవన్‌లో దేశభక్తి జోష్

**- 80వ స్వాతంత్ర్య దినోత్సవం: కేటీఆర్ చేతుల మీదుగా జాతీయ పతాకావిష్కరణ...**

**- కల్వకుర్తి ఉద్యమనేత డా. విజిత రెడ్డి సహా బీఆర్ఎస్ శ్రేణుల భాగస్వామ్యం..**



ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, విజన్ ఆంధ్ర, ఆగస్ట్ 15 : “స్వాతంత్ర్యం మన హక్కు, తెలంగాణ మన గర్వం” అనే నినాదాలతో హైదరాబాద్ తెలంగాణ భవన్ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలతో పులకించింది. శనివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర నేత కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జెండా ఎగురుతుండగా వేలాది మంది కార్యకర్తలు “భారత్ మాతా కీ జై” నినాదాలతో భవన్ ప్రాంగణాన్ని దద్దరిల్లేలా చేశారు.
స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ కేటీఆర్ మాట్లాడుతూ, తెలంగాణ సాధనలో ప్రజల పోరాటమే నేటి స్వేచ్ఛకు పునాది అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ ముందుకు సాగుతుందని, ప్రతి కార్యకర్తా ప్రజాసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ మాజీ ఇంచార్జి, సీనియర్ తెలంగాణ ఉద్యమకారులు డా. విజిత రెడ్డి పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉద్యమ రోజులను గుర్తుచేసుకుంటూ యువతకు స్ఫూర్తినిచ్చారు. త్రివర్ణ పతాకాలతో, బ్యాండ్ మేళాలతో, దేశభక్తి గీతాలతో తెలంగాణ భవన్ సంబరాలకు వేదికైంది. పార్టీ నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తూ రాజ్యాంగ విలువలను కాపాడేందుకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం రోజున తెలంగాణ భవన్‌లో మారుమోగిన దేశభక్తి నినాదాలు, బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.

# అచ్చంపేట పట్టణంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**

**ప్రజా ప్రతినిధులు అధికారులు**

అచ్చంపేట ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర) : అచ్చంపేట పట్టణంలో శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి స్థానిక ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ యందు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ జెండా ఆవిష్కరణ చేశారు అదేవిధంగా మున్సిపల్ కార్యాలయం మార్కెట్ యార్డ్ ఎంపీడీవో ఆర్డీవో అంబేద్కర్ విగ్రహం వద్ద వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు వేడుకల్లో అధికారులు ప్రజాప్రతినిధులు జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా జీసస్ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మనందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ప్రజాస్వామ్య విలువలు రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు అచ్చంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు అదేవిధంగా అచ్చంపేట నియోజకవర్గంలోని బల్మూర్ లింగాల ఉప్పునుంతల అమ్రాబాద్ పదర వంగూరు చారకొండ మండలాల్లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజాప్రతినిధులు అధికారులు మువ్వెన్నెల జెండా ను ఎగురవేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉద్యోగులు యువత పట్టణ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఈరోజు టీఎన్జీవో జిల్లా కార్యాలయావరణలో




నిజామాబాద్ ఆగస్టు15:( విజన్ ఆంధ్ర) : ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ ,టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు శ్రీ నాశెట్టి సుమన్ కుమార్ గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం... జెండా ఆవిష్కరణకు ముందుగా, వందేమాతర గేయం తో మొదలై, జాతీయ పతాకాన్ని ఎగరవేసి, జాతీయ గీతం , అనంతరం తెలంగాణ గేయాన్ని పాడుతూ... జెండా వందనాన్ని నిర్వహించి, ఉద్యోగులకు మరియు జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, మీడియాతో మాట్లాడుతూ.... స్వతంత్ర పోరాటంలో అసువులు బారిన అమర వీరులకు జోహార్లు తెలిపి స్మరించుకొని,

80 వసంతాలుగా స్వతంత్ర భారతదేశం అభివృద్ధి చెందిన తీరును కొనియాడుతూ... నేటి కలియుగం నందు కంప్యూటర్ యుగంతో పోటీపడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల చెంతకు తీసుకువెళడంలో ఉద్యోగుల పాత్ర అభినందనీయమని కొనియాడుతూ... జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ప్రతి ఉద్యోగి అంకితభావంతో విధులు నిర్వహిస్తూ,రాష్ట్ర అభ్యున్నతికి పాటుపడాలని కోరారు ఇట్టి జాతీయ పండుగకు టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ , రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మచ్చుకూరి సతీష్, జిల్లా సహాధ్యక్షులు పెద్దోళ్ల నాగరాజు, కోశాధికారి నిరంజన్ గౌడ్, సలహాదారులు వనమాల సుధాకర్, ఉపాధ్యక్షులు సంజీవయ్య ,సునీత, జాఫర్ హుస్సేన్,అర్బన్ యూనిట్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, సర్వే స్పెషల్ యూనిట్ అధ్యక్షులు సూర్య ప్రకాష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్,ప్రకాష్, రాజేశ్వర్ ,మహిళా జిల్లా కార్యవర్గ సభ్యులు గీతారెడ్డి, మంగమ్మ, విజయలక్ష్మి, క్లాస్ ఫోర్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్ మరియు వివిధ శాఖల ఉద్యోగులు, మహిళా ఉద్యోగినిలు హాజరైనారు

## జీజీహెచ్ నిజామాబాద్‌లో దేశభక్తి ఉప్పొంగేలా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నిజామాబాద్ ఆగస్టు15 ( విజన్ ఆంధ్ర ) : నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో (జీఎంసీ) 2026, ఆగస్టు 15న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మిక్కిలి దేశభక్తి, ఉత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపల్, అదనపు వైద్య విద్య సంచాలకులు ఎన్. కృష్ణమోహన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.
?ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ రాములు, వైస్ ప్రిన్సిపాల్స్ సునీల్, దినేష్‌లతో పాటు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రమాదేవి, సూపరింటెండెంట్ మధుసూదన్, సీనియర్ సిబ్బంది సూపరింటెండెంట్ పెద్దొల్ల నాగరాజు, సుజాత, గాయత్రి, జ్యోతి, సాయిబాబా, పృథ్వీ, రంజిత్, రవిచంద్ర పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించేందుకు వైద్యులు, అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ రెసిడెంట్లు, కళాశాల సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగించిన వక్తలు ప్రజలకు వైద్యసేవలు అందించడంలో మరియు వైద్య విద్యను ముందుకు తీసుకెళ్లడంలో హెల్త్‌కేర్ ప్రొఫెషనల్స్ బాధ్యతను గుర్తుచేశారు. ప్రాంగణమంతా దేశభక్తి స్ఫూర్తితో నిండిపోగా, వేడుకలు సంతోషకరమైన వాతావరణంలో ముగిశాయి.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

### త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

### ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

నిజామాబాద్, ఆగస్టు 15 :( విజన్ ఆంధ్ర ) నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా
రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మీదట, పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని నివేదిస్తూ, ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, డెయిరీ, పశు సంవర్ధక, అటవీ, విద్యా, వైద్యారోగ్య, మహిళా శిశు సంక్షేమం, మిషన్ భగీరథ, నీటి పారుదల, సమగ్ర శిక్ష అభియాన్ తదితర శాఖల ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్స్ ను సందర్శించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి, ఆర్టీసీ, విద్యుత్, పౌర సరఫరాలు, హౌసింగ్ తదితర శాఖల శకటాల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. పతకాలు పొందిన పోలీసులకు మెడల్స్ బహూకరించారు. స్వాతంత్ర్య సమర యోధులను, వారి కుటుంబీకులను ఘనంగా సన్మానించారు.

పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. కంజర రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, విశ్వ వికాస్ హైస్కూల్, నవీపేట్ బాలికల జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులు, టైం స్కూల్ చిన్నారులు సాంస్కృతిక గేయాలపై చక్కటి అభినయం ప్రదర్శించారు.

ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి పి.సుదర్శన్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ, ఆర్.భూపతి రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, నగర మేయర్ ఉమారాణి, రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, అదనపు కలెక్టర్ భుజంగరావు, డీఎఫ్ఓ ప్రశాంత్ బాజీరావు పాటిల్ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ట్రైనీ కలెక్టర్ సురేష్, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ట్రైనీ ఆర్డీఓ సందీప్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## దేశ ఐక్యత, సమగ్రత కోసం పాటు పడాలి

**- ప్రతి ఒక్కరు పూర్తి వందేమాతరం ఆలపించాలి**

**- పలు చోట్ల త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...**

నిజామాబాద్ ఆగస్టు15:(విజన్ ఆంధ్ర )ప్రతి ఒక్కరు దేశ ఐక్యత, సమగ్రత కోసం పాటుపడాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని పలు అసోసియేషన్ల కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం తొలిసారి పూర్తి వందేమాతరం గీతాన్ని పాడాలని చట్టం తీసుకురావడం మంచి పరిణామం అన్నారు. ఇకపై ఎక్కడైతే జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారో అక్కడ పూర్తి వందేమాతరం ఆలపించాలని కోరారు. స్వాతంత్ర సమరయోధుల పోరాట స్ఫూర్తితో దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. ఆనాటి అమరుల త్యాగాల వల్లే స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని పేర్కొన్నారు. 2047 వరకు వికసిత్ భారత్ సాధించేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. జాతీయ సమైక్యత, దేశ భద్రత, స్వదేశీ ఆత్మ విశ్వాసం దిశగా ముందుకు సాగాలన్నారు. మొదటగా బస్ స్టాండ్ ఆవరణలోని ఆటో స్టాండ్ అసోసియేషన్, అనంతరం లలిత కాంప్లెక్స్‌ని మొబైల్ షాప్స్ అసోసియేషన్, అనంతరం క్యాంపు కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే సన్ రైజ్ హాస్పిటల్ లో జాతీయ జెండాను ఎగుర వేశారు. కాగా బీజేపీ జిల్లా కార్యాలయం, కార్పొరేషన్ కార్యాలయంలో, పరేడ్ మైదానంలో జరిగిన అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీజేపీ కార్పోరేటర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో 418 కోట్ల రైతు భరోసా

మహిళా సంక్షేమ పథకాల కింద జిల్లాలో ఇప్పటివరకు రూ. 271 కోట్ల 12 లక్షలు విడుదల చేశాం. రూ. 500కే గ్యాస్ సిలిండర్ పథకం కింద జిల్లాలో 1 లక్ష 76 వేల 570 మంది అక్కచెల్లెమ్మలకు రూ. 21 కోట్ల 68 లక్షల సబ్సిడీ అందించాం. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు 26 కోట్ల 70 లక్షల అదనపు రుణాలు ఇప్పించాం. మహిళ ఆర్థికంగా బలపడితేనే కుటుంబం, సమాజం బలపడతాయి. పేదలకు సొంత ఇల్లు కల నెరవేర్చడం మా ప్రభుత్వ ధ్యేయం. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద సంగారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు 12,823 ఇళ్లు మంజూరు చేసి రూ. 211 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేశాం. గృహజ్యోతి పథకం కింద 2 లక్షల 18 వేల 691 గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. 204 కోట్ల 30 లక్షలతో గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేస్తున్నాం. పేదవాడికి గూడు, గుక్కెడు నీరు, కడుపునిండా అన్నం ఇవ్వడమే మా లక్ష్యం అని పేర్కొన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం. అందుకే ఆరోగ్య రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టాం. సంగారెడ్డిలో రూ. 275 కోట్లతో 500 పడకల ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి, రూ. 168 కోట్లతో మెడికల్ కాలేజీ భవనం, రూ. 34 కోట్లతో నర్సింగ్ కాలేజీ నిర్మాణం జరుగుతున్నాయి. సదాశివపేటలో 60 కోట్లతో 100 పడకల ఏరియా ఆసుపత్రి, 50 పడకల మాతాశిశు ఆసుపత్రి నిర్మిస్తున్నాం. జహీరాబాద్‌లో 10 కోట్ల 46 లక్షలతో 50 పడకల మాతాశిశు ఆసుపత్రి పనులు జరుగుతున్నాయి. ప్రతి మండలంలో జనఔ, ఖూనఔ లను అప్‌గ్రేడ్ చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నాం.

**అభివృద్ధి, సంక్షేమమే మా మంత్రం: సంగారెడ్డిని నంబర్ 1 చేద్దాం**

గత ప్రభుత్వాలు చేసిన తప్పులను సరిదిద్దుతూ నేడు అభివృద్ధి, సంక్షేమం అనే రెండు కళ్లతో ముందుకు సాగుతున్నాం. విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సంక్షేమం ప్రతి రంగంలోనూ సంగారెడ్డి జిల్లాను రాష్ట్రంలోనే నంబర్ 1 గా నిలపాలని సంకల్పించాం. అమరవీరుల ఆశయాలను సజీవంగా ఉంచుతూ, ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి చేతికి పని అందించే వరకు మా పోరాటం ఆగదు. అని స్పష్టం చేశారు. విద్యార్థుల చేత ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను మంత్రి ఆసక్తిగా వీక్షించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందించారు. ఈ వేడుకలలో కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీపరితోష్ పంకజ్ వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లి తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తలకొండపల్లి, ఆగస్టు 15, (విజన్ ఆంధ్ర): తలకొండపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.తహసిల్దార్ కే. రమేష్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ జెండాకు అభివందనం చేశారు.అనంతరం తహసిల్దార్ రమేష్ కుమార్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకోవాలని, యువత దేశాభివృద్ధిలో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.టి. శ్రీ రాజశేఖర్ రెడ్డి,వివిధ పార్టీల నాయకులు, యువకులు, విద్యార్థులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం మండలం లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

వెంకటాపురం ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర): ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రము తో పాటు మండల వ్యాప్తంగా శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు , జూనియర్ కాలేజీ తో పాటు రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, వివిధ సంస్థల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేశారు.దేశ భక్తి ని చాటారు.భారత్ మాతా కీ జై వందేమాతరం అంటూ నినదించారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలి

**- జడ్జి కుంభ సందీప్**

బోథ్. ఆగస్టు 15. (విజన్ ఆంధ్ర): చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని అప్పుడే నేరాలు తగ్గుతాయని జడ్జి కుంభ సందీప్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం బోథ్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో న్యాయ అవగాహన కార్యక్రమంను నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులకు, మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రక్షణలు, మహిళల కోసం రూపొందించిన వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. భారత రాజ్యాంగం మహిళలకు సమాన హక్కులు కల్పించడంతో పాటు వారి రక్షణ, అభివృద్ధికి అనేక చట్టపరమైన అవకాశాలను కల్పించిందని తెలిపారు. బాలికలు తప్పనిసరిగా చదువుకోవాలని, విద్యే వారి భవిష్యత్తుకు బలమైన పునాదని అన్నారు. చదువుతోనే బాలికలు తమ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోగలరని సూచించారు. మహిళలు తమ హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి అన్యాయం జరిగినా ధైర్యంగా చట్టపరమైన సహాయం పొందేందుకు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దమ్మపాల్, కుమ్మరి విజయ్ కుమార్, ఎట్టం రాములు, మహేష్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రెపరెపలాడిన జాతీయ జెండా

చేవెళ్ల, ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర) : చేవెళ్ల మున్సిపల్ వార్డులతో పాటు, మండల పరిధిలోని వివిధ గ్రామాలతో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో ఆయా గ్రామాలు, వార్డుల్లో జాతీయ జెండాలను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచులు, పంచాయతీ అధికారులు, విద్యార్థులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటేలా కార్యక్రమాలు నిర్వహించారు. చేవెళ్ల పట్టణంలో ప్రధాన రహదారిపై విద్యార్థులు జాతీయ జెండాతో ర్యాలీలు నిర్వహించారు, పలుచోట్ల విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ



గజ్వేల్, 15 ఆగస్టు 2026 (విజన్ ఆంధ్ర) : 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇందిరా పార్క్ చౌరస్తాలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల, స్వాతంత్ర్య సమరయోధులకు వినమ్రంగా నివాళులర్పించారు గజ్వేల్ ప్రజలందరికీ హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో భారత్ ప్రతి రంగంలోనూ అద్భుతమైన పురోగతి సాధించిదని, నేడు ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, ఐటీ, సెమీకండక్టర్లు, మౌలిక వసతులు, అంతరిక్ష రంగం నుంచి రక్షణ ఉత్పత్తుల తయారీ వరకు భారత్ అపూర్వమైన ఆత్మవిశ్వాసం, సామర్థ్యంతో ముందుకు సాగుతోందన్నారు. మోదీ నాయకత్వంలో దేశ సరిహద్దులను కాపాడటమే కాకుండా, మన భద్రతకు ముప్పు కలిగించే శక్తులకు తగిన సమాధానం చెప్పగల శక్తి, సంకల్పం నేటి భారతదేశానికి ఉన్నాయన్నారు. ఈ వేడుకల్లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, కౌన్సిలర్ రోట్టెల శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు కొన్నె రాజిరెడ్డి, వెంకట్ రెడ్డి, బీజేపీ ఎస్సీ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, సిద్దిపేట జిల్లా కౌన్సిల్ సభ్యులు చేప్యాల వెంకట్ రెడ్డి, చేనేత సహకార సంఘం వైస్ చైర్మన్ వలన్దాస్ సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ రోట్టేల రాందాస్, సిద్దిపేట జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి నాగు ముదిరాజ్, మహిళా మోర్చా సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షురాలు అలేటి సుమతి, బిజెపి సిద్దిపేట జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ కాశమైన సందీప్, గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్ కుమార్, గజ్వేల్ పట్టణ ఉపాధ్యక్షురాలు చేన్నోజి నీరజ, గజ్వేల్ పట్టణ కార్యదర్శి తలారి రాజు, బీజేపీ సీనియర్ నాయకులు కొలుపుల హనుమంత్, ఎన్నెల్లి స్వామి, కిష్ట గౌడ్, శ్రీరాం కృష్ణ, కుదుళ్ల దేవేందర్, మంగళంపల్లి సత్యనారాయ, బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షులు గడియారం రాజేశ్వర్ చారి, గోపాల్ యాదవ్, రోట్టేల రాహుల్, టోనీ యాదవ్, పెద్దింటి భాను ప్రసాద్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాలి

**- సేవా ఫౌండేషన్ చైర్మన్ తాండ బాలకృష్ణ గౌడ్**



గజ్వేల్ నియోజకవర్గం, 15 ఆగస్టు 2026 (విజన్ ఆంధ్ర) : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన సేవా ఫౌండేషన్ చైర్మన్ తాండ బాలకృష్ణ గౌడ్, తన మిత్రుడు రత్నాకర్ తో కలిసి 10 కిలోమీటర్ల రన్ నిర్వహించారు. “ఆరోగ్యమే మహాభాగ్యం.. రోజూ వ్యాయామం చేయండి, ఆరోగ్యంగా జీవించండి” అనే నినాదంతో వీరు ఈ పరుగును విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా వీరి ఆశయాన్ని, రన్నింగ్ ను గుర్తించిన మక్త గ్రామానికి చెందిన పద్మా రెడ్డి మార్గమధ్యలో రన్నర్స్ ను శాలువాతో సత్కరించి ఘనంగా అభినందించారు. అనంతరం సేవా ఫౌండేషన్ చైర్మన్ తాండ బాలకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఆధునిక జీవనశైలి కారణంగా శారీరక శ్రమ తగ్గిపోయి మధుమేహం (షుగర్), రక్తపోటు (బిపి), గుండె సంబంధిత వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ రోజూ కనీసం 30 నుంచి 45 నిమిషాల పాటు నడక, జాగింగ్ లేదా రన్నింగ్ వంటి వ్యాయామం చేయాలని సూచించారు. దీనివల్ల శరీరం దృఢంగా మారడమే కాకుండా మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. యువతతో పాటు అన్ని వయస్సుల వారు వ్యాయామాన్ని తమ రోజువారీ జీవితంలో భాగంగా చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

## ఆనాటి స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలితమే ఈనాటి భారతదేశం స్వేచ్ఛగా జీవిస్తుంది

**- కొయ్యడ శ్రీనివాస్**

హనుమకొండ జిల్లా పరకాల విజన్ ఆంధ్ర ఆగస్టు 15 : పరకాల పట్టణంలో 19 వార్డులు లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి 19 వార్డు కౌన్సిలర్ కోయ్యడ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ఎంతోమంది స్వాతంత్రం కోసం అమరులైన వారి త్యాగాల ఫలితమే ఈరోజు ఈ స్వాతంత్ర భారతదేశం ఈ దేశంలో స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటూనంటే జీవిస్తున్నామంటే వారు చేసిన పోరాటమే మనకు ఫలితంగా ఈనాటి భారత దేశంలో మనందరం కూడా వారిని స్మరించుకోవాలి మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి పరిపాలన పేద బడుగు బలహీన వర్గాలకు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఆనాడు స్వర్గీయ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ గారు దేశంలో పెద్దరికం ఎస్సీ ఎస్టీ బీసీలకు భూసంస్కరణ తీసుకొచ్చి ఆదుకున్నది అదే తరుణంలో ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం పేదలందరికీ కల నెరవేర్చడం ఇందిరమ్మ ఇండ్ల ద్వారా మరియు పింఛన్లు ఆరోగ్యశ్రీ కార్డు ఉచిత 200 యూనిట్లు కరెంటు రైతుల రుణమాఫీ ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ఇవన్నీ కూడా ఎంతో పెద్ద ఎత్తున పథకాలు అందజేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ముందుకు పోతున్నారని ఈ సందర్భంగా శ్రీనివాస్ అన్నారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సమన్వయ కమిటీ సభ్యులు ఎండి రంజాన్ అలీ పూసల సదానందం దుప్పటి రాజేష్ జెరిపోతుల గోపి నీకు సురేష్ వెల్తూరి సమంత వర్ధన్ సాయి అంగన్వాడీ టీచర్ సునీత రాహుల్ విజయ్ మరియు తదితరులు పాల్గొన్నారు

## సాలూరలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా...

బోధన్, ఆగష్టు15 (విజన్ ఆంధ్ర): బోధన్ డివిజన్ సాలూర మండలంలో మువ్వన్నెల జండా రెపరెపలాడింది. 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండలంలో స్వాతంత్ర దినోత్సవ సంబరాలు అంబరాన్ని అంటాయి. ప్రభుత్వ కార్యాలయాలు, పిఏసిఎస్ లలో, పాఠశాలల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. స్వీట్లు పంచిపెట్టి వేడుకలు చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లావణ్య రవి, తహసిల్దార్ అజమత్ నవాజ్ ఎంఈఓ రాజీ మంజుష, ఎంపీడీవో నర్సయ్య స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాలూర పిఏసిఎస్ వైస్ చైర్మన్ సందీప్ రెడ్డి, సీఈఓ సంజీవ్, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తులు, షూల పంపిణీ

నంగునూరు మండలం ఆగస్టు 15 విజన్ ఆంధ్ర : సిద్దిపేట నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 65 మంది విద్యార్థులకు దాతల సహకారంతో శనివారం క్రీడా దుస్తులు, షూలను పంపిణీ చేశారు. హైదరాబాద్‌కు చెందిన రాజా నిఖిల్--శ్వేత దంపతులు సుమారు రూ.50 వేల వ్యయంతో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్, షూలను అందజేశారు.

ఈ సందర్భంగా దాతలు రాజా నిఖిల్--శ్వేత దంపతులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతోందని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకుని రావాలని ఆకాంక్షించారు.

గ్రామ సర్పంచ్ పోతరాజు రేణుక--రమేశ్ మాట్లాడుతూ "మానవ సేవయే మాధవ సేవ" అని అన్నారు. సాటి వారికి సహాయం చేయడం, సేవ చేయడం ప్రతి మనిషి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన క్రీడా దుస్తులు, షూలను అందించిన దాతల సేవాభావాన్ని అభినందించారు. అనంతరం రాజా నిఖిల్ -శ్వేత దంపతులను పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగారపు అఖిల కృష్ణ, వార్డు సభ్యులు నరేశ్, ప్రవీణ్, మల్లేశం, నర్సింలు, మంగ రాజు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## యువతలో దేశభక్తి, నాయకత్వస్ఫూర్తిని నింపిన 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విజన్ ఆంధ్ర కేశంపేట 16 రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం లోని శ్రీ కాకతీయ హై స్కూల్లో 80వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు దేశభక్తి క్రమశిక్షణ నాయకత్వం స్ఫూర్తిని ప్రతిబింబించేలా విద్యార్థుల భాగస్వామ్యంతో వేడుకలు వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాది జెడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి స్వాతి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ రంగనాథన్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులు దేశభక్తి భావాలను పెంపొందించుకోవాలని క్రమశిక్షణతో విద్యను అభ్యసించి భవిష్యత్తులో దేశ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు విద్యార్థులు దేశభక్తి గీతాలు సంస్కృతిక కార్యక్రమాలు ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత సమగ్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.

## ఉత్తమ వీఓఏగా పిడిశెట్టి దేవిక

నంగునూరు మండలం ఆగస్టు 15 విజన్ ఆంధ్ర : 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సిద్దిపేట కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఇందులో నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామానికి చెందిన ఐకేపీ వీఓఏ పిడిశెట్టి దేవిక ఉత్తమ వీఓఏగా ఎంపికై కలెక్టర్ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు.

ఈ సందర్భంగా దేవిక మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ప్రతిభా పురస్కారం అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు. ఇకముందు కూడా అక్కెనపల్లి గ్రామంలో ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, ప్రతి కార్యక్రమంలో గ్రామాన్ని ముందువరుసలో నిలిపేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.



## ప్రభుత్వం గీతా కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

### - కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమణ

జన్నారం, ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వం గీ త కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెర వే ర్చాలని కల్లు గీతా కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షు లు మేకపోతుల రమణ డిమాండ్ చేశారు. గీతన్న ల చైతన్య యాత్రలో భాగంగా శనివారం రోజున జన్నారం మండలకేంద్రంలోని సర్దార్ సర్వాయి పా పన్న గౌడ్ విగ్రహం వద్ద గీత కార్మికుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జీవో ప్రకారం 50 సంవత్సరాలు పైబడిన గీత కార్మికులు అందరికీ రూ. 4 వెల పెన్షన్ ఇవ్వడమే కాకుండా ప్రమాదాని కి గురైన గీతా కార్మికులకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. ఇప్పటికీ ప్రభుత్వం వద్ద పెం డింగ్లో ఉన్న 20 కోట్ల ఎక్స్‌గ్రేషియా డబ్బులను బా ధితులకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈనె ల 18న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ట్యాంక్ బ్యాండ్ పై ఆయన విగ్రహాన్ని ప్రతిష్టించి సర్వాయిపేట, తాటికొండ ఖిలాసపురం కిలాషాపురం కోటలను ప్రభుత్వం పర్యాటక ప్రాం తాలుగా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం ముందు కవ్వాల గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం జన్నారం మండల కేంద్రంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లకొండ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జయ రాములు, జిల్లా అధ్యక్షులు కాసారపు లచ్చా గౌడ్, మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలసాని శ్రీ నివాస్ గౌడ్, మండల గౌడ సంఘం అధ్యక్షులు మూల భాస్కర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పోడేటి రవి గౌడ్, జిల్లా నాయకులు కాసారపు పోచాగౌడ్, పర కాల తిరుపతి గౌడ్, మల్లేష్ గౌడ్, బాలగౌడ్, సిపిఎం మండల కార్యదర్శి కొండగోర్ల లింగన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కనికారపు అశోక్ తదితరులు పాల్గొన్నారు

## మానవత్వాన్ని చాటిన ప్రముఖ వ్యాపారి వద్ది శ్రీనాథ్

### -గిరిజనుడికి 10 వేలు ఆర్థిక సహాయం

వెంకటాపురం ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర): అడవి పై ఆధారపడి అటవీ ఉత్పత్తుల సేకరణలో భాగంగా ఆదివాసీలు నిత్యం అడవికి వెళ్తూ ఉంటారు. అడవిలో దొరికే వెదురు కోసం గుట్టల పైకి వెళ్లి వెదురు తెచ్చి అల్లికలు చేసి జీవనోపాధి పొందుతున్నారు. ఈ క్రమంలో ఇప్పగూడెం గ్రామానికి చెందిన బొగ్గుల కృష్ణ అటవీ ఉత్పత్తుల కోసం అడవికి వెళ్లి వస్తున్న క్రమంలో మావోయిస్టు లు దారిలో పెట్టిన ఐ ఈ డి బాంబు తొక్కి భారీ విస్ఫో టనం జరిగి కాలు మొత్తం తొలిగించడం జరిగింది. బాధితుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం అందక పోవడం తో ఈ గిరిజన కుటుంబం అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. జై పూర్ కృత్రిమ లెగ్ పెడితే తన పనులు తాను చేసుకునే అవకాశం ఉ ంటుందని బాధితుడు ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్నాడు. వెంకటాపురం ఎరువుల షాప్ యజమాని వద్ది శ్రీనాథ్ శనివారం బాధితుడు బొగ్గుల కృష్ణ ఇంటికి వెళ్లి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమం లో రామచంద్ర పురం ఉప సర్పంచ్ కంతి శంకర్ గ్రామస్తులు ఉన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ చైర్పర్సన్
- పట్టణాభివృద్ధి, ప్రజారోగ్యమే లక్ష్యంగా పని చేయాలని పిలుపు

గజ్వేల్, 15 ఆగస్టు 2026 (విజన్ ఆంధ్ర) : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పురపాలక సంఘం కార్యాలయంలో భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్ జాతీయ జెండాను ఆవిష్కరించి మువ్వన్నెల పతాకానికి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్ మాట్లాడుతూ ప్రజాసేవే పరమావధిగా పట్టణ సమగ్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి పాలకవర్గం, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పురపాలక సంఘానికి అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ కళ్యాణ్ కార్ పద్మా బాయి నర్సింగ రావు, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జన్నారం ఎంపిడిఓకు ఉత్తమ ప్రతిభ పురస్కారం

జన్నారం, ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర) : జన్నారం ఎంపిడిఓకు ఉ త్తమ పురస్కారం లభించింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా శనివా రం రోజున మంచిర్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్ సముదాయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ న్నారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ అధికా రి ఇంచార్జి ఎంపీపీఓ ఉమర్ షరీఫ్ మండలంలో అందించిన ఉత్తమ సేవలకు గాను రాష్ట్ర ప్రభుత్వ ప్రోటోకాల్ & ప్రజాసంబంధాల సలహాదారులు హ ర్కా వేణుగోపాల్ రావు,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ల చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభా పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధి కారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కుల్కచర్ల, ఆగస్టు, 15(విజన్ ఆంధ్ర): కుల్కచర్ల మండల ప్రజలు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద మువ్వన్నెల జెండా రెపరెపలాడుతూ కనిపించింది. విద్యార్థులు, యువకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు తమ కార్యాలయాల దగ్గర జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం చిన్నారులకు స్వీట్లు పంచిపెట్టారు. కుల్కచర్ల ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో రామకృష్ణ నాయక్ జెండాను ఎగురవేశారు. అనంతరం స్వాతంత్ర్య సంగ్రామంలో తమ ప్రాణాలను అర్పించిన మహనీయుల గొప్పతనాన్ని గుర్తు చేశారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. కార్యక్రమంలో కుల్కచర్ల ఎస్సై రమేష్ కుమార్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ పతాక ఆవిష్కరణ.




--జెండాను ఆవిష్కరించిన జాతీయ బీసీ నాయకులు రాజకుమార్.

తాండూరు, ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర) 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్దార్ పటేల్ అసోసియేషన్ – – తాండూర్, బీసీ సంఘం -- తాండూర్ ఆధ్వర్యంలో సర్దార్ పటేల్ చౌక్ వద్ద జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ కందుకూరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకొని ఘనంగా నివాళు లర్పించారు. రాజ్‌కుమార్ కందుకూరి మాట్లాడుతూ, "ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ. కుల, మత, రాజకీయాలకు అతీతంగా దేశ సమగ్రత, ఐక్యతను కాపాడుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత. స్వాతంత్ర్య ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికి అందినప్పుడే నిజమైన స్వాతంత్ర్యానికి సార్థకత చేకూరుతుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్ పటేల్ అసోసియేషన్, బీసీ సంఘం నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, యువకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఉత్తమ వైద్యుడిగా డాక్టర్ రమేష్ రెడ్డికి ప్రశంసా పురస్కారం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగస్టు 15 ని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రమేష్ రెడ్డికి జిల్లా ఉత్తమ వైద్యుడిగా ప్రశంసా పురస్కారం లభించింది. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కమిషనరేట్ లో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ కె. హైమావతి చేతుల మీదుగా డాక్టర్ రమేష్ రెడ్డి ఈ ప్రశంసా పురస్కారాన్ని అందుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను మెరుగుపరచడంతో పాటు రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు డాక్టర్ రమేష్ రెడ్డి చేస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారం అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవల పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ,ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నందుకు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ప్రశంసా పురస్కారం అందించడం ఎంతో సంతోషంగా, గౌరవంగా ఉందన్నారు. ఈ గుర్తింపు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులోనూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ కె. హైమావతి కి డాక్టర్ రమేష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ పురస్కారం రావడంపై హుస్నాబాద్ చెందిన పలువురు, సిబ్బంది డాక్టర్ రమేష్ రెడ్డి ప్రశంసించారు.



# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలతోనే దేశానికి స్వేచ్ఛ

**- సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్**

**- రావులపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**



చేవెళ్ల, ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర): స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్ అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని రావులపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. యువత విద్యతో పాటు క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. గ్రామ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి అందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనూష అంజన్ కుమార్, కార్యదర్శి లింగం, వార్డు సభ్యులు మల్లేశ్వరి, జ్యోతి, గోపాల్, రమేష్, నర్సింలు, జైపాల్ రెడ్డి, గోటూరి కుమార్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్, ఉపాధ్యాయులు ఆశీర్వాదం, లక్ష్మణ్, అంగన్వాడీ టీచర్ కమల, ఆశా వర్కర్ నీరజ, వివోఏ మంజుల, సుమిత్ర, మాజీ ఉప సర్పంచ్ పట్లోళ్ల నాగిరెడ్డి, గ్రామస్తులు హనుమంత్ రెడ్డి, బేగరి కృష్ణవేణి, యాదయ్య, గోటూరి విజయ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చెడు అలవాట్లు, వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి

**- బూరం అభినవ్ ప్రధానాచార్యుడు**

**- రాజగోపాలపేట పాలిటెక్నిక్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

నంగునూరు మండలం ఆగస్టు 15 విజన్ ఆంధ్ర : దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన పోరాటాలు, మరెందరో త్యాగధనుల ప్రాణత్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడు బూరం అభినవ్ అన్నారు. రాజగోపాలపేటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యుడు బూరం అభినవ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అని చెప్పారు. విద్యార్థుల ప్రథమ కర్తవ్యం విద్యను శ్రద్ధగా అభ్యసించడమేనని పేర్కొన్నారు. క్రమశిక్షణతో విద్యను పూర్తి చేయాలని కోరారు. సమాజానికి, దేశానికి సేవ చేసే బాధ్యతాయుతమైన భావి పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు.

ప్రస్తుత కాలంలో టీనేజ్ యువత చెడు అలవాట్లు, వివిధ రకాల వ్యసనాలకు బానిసలై తమ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని చెప్పారు. సత్ప్రవర్తనతో మెలగాలని తెలిపారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు.



దేశ స్వాతంత్ర్యాన్ని సాధించిన మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు సయ్యద్ షాహెబాజ్, పాతూరి శ్రీనివాసరెడ్డి, వై.రాజు, అధ్యాపకులు సంతోష్, రాజమౌళి, కిషోర్, నవీన్, కవిత, వైదేహి, లైబ్రేరియన్ మధుబాబు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# చింతకుంట పల్లి గ్రామంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విజన్ ఆంధ్ర కేశంపేట 16 మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పోచమని రమేష్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం గ్రామంలోని విద్యార్థులకు సర్పంచ్ పోచమ్మను రమేష్ యాదవ్ స్టడీ టేబుల్ లు పంపిణీ చేశారు. విద్యార్థులు విద్యలో ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంధ్య వార్డు సభ్యులు మల్లేష్ యాదవ్ జంగయ్య కర్ణమ్మ సల్మాబేగం మనీషా ఉపాధ్యాయులు సుచరిత షాహిన్ విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# శ్రావణమాసం సందర్భంగా వీరభద్ర స్వామి మాలధారణ

భీమదేవరపల్లి, ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర) : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో శ్రావణమాసం సందర్భంగా నక్షత్ర దీక్ష స్వాములకు వీరభద్ర స్వామి మాలధారణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అర్చకులు శ్రీ మొగిలిపాలెం రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ స్వామి మాల ధరించారు. పలువురు భక్తులు కూడా భక్తిశ్రద్ధలతో మాలలు ధరించారు. మాలధారణ అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్యాన మందిరాన్ని ప్రారంభించి, నక్షత్ర దీక్ష స్వాముల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీక్షా కాలంలో మధ్యాహ్నం స్వాములకు భిక్ష, సాయంత్రం అల్పాహారం అందించడంతో పాటు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, గ్రామ పెద్దలు, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు, అర్చకులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



# జెండా ఎగరని పల్లె దవాఖాన.. అధికారుల తీరుపై స్థానికుల విమర్శలు

చౌటకూర్, ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర) :- సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల కేంద్రంలోని పల్లె దవాఖాన (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) వద్ద స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించకపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. దేశవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రజా సేవా కేంద్రాల్లో మువ్వన్నెల జెండాను ఘనంగా ఎగురవేస్తుంటే, మండల కేంద్రంలోని పల్లె దవాఖాన వద్ద మాత్రం జెండా ఆవిష్కరణ జరగకపోవడంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

అవగాహన కల్పించాల్సిన కేంద్రంలోనే నిర్లక్ష్యం:

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దవాఖానలో వైద్యుడు అందుబాటులో ఉన్నప్పటికీ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించలేదు. మండల కేంద్రంలో పల్లె దవాఖాన నడుస్తున్న విషయమే చాలామందికి తెలియని పరిస్థితి నెలకొంది. ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రాథమిక వైద్య సేవలపై విస్తృతంగా ప్రచారం, అవగాహన కల్పించాల్సిన చోట.. జాతీయ పర్వదినం రోజున కనీస కార్యక్రమం కూడా చేపట్టకపోవడం బాధాకరమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

అధికారుల వివరణ కోరుతున్న స్థానికులు:

మండల కేంద్రంలో నిర్వహించిన ఇతర అధికారిక కార్యక్రమాలకు సిబ్బంది హాజరైనప్పటికీ, నేరుగా పల్లె దవాఖాన ప్రాంగణంలో జెండా ఎందుకు ఎగురవేయలేదో స్పష్టం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ సంస్థలపై ప్రజల్లో నమ్మకం పెంచేలా బాధ్యతగా వ్యవహరించాల్సిన అధికారులు ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని పేర్కొన్నారు.

ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, పల్లె దవాఖాన వద్ద జాతీయ పర్వదినాలను అధికారికంగా నిర్వహించాలని, అలాగే అక్కడ అందుబాటులో ఉన్న వైద్య సేవలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# విజన్ ఆంధ్ర ఎఫెక్ట్..



మర్పల్లి, ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర): రైతులు నాణ్యత లేని ఎరువులతో నష్టపోతున్నారంటూ విజన్ ఆంధ్రలో శుక్రవారం ప్రచురితమైన కథనానికి వ్యవసాయ శాఖ అధికారులు స్పందించారు. ఈ నేపథ్యంలో శనివారం మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ కోట మర్పల్లి గ్రామంలోని రైతుల పొలాలను సందర్శించి పంటల పరిస్థితిని పరిశీలించారు.కోట మర్పల్లి గ్రామానికి చెందిన రైతులు టీఎస్‌పీ ఎరువులు వినియోగించినప్పటికీ పంటలు ఆశించిన స్థాయిలో ఎదగలేదని, ఎరువుల నాణ్యతపై అనుమానాలు ఉన్నాయని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఏవో శ్రీకాంత్ రైతుల పొలాలను స్వయంగా పరిశీలించి పంటల పరిస్థితిని అంచనా వేశారు. అలాగే రైతులు కొనుగోలు చేసిన టీఎస్‌పీ ఎరువులను కూడా తనిఖీ చేసి, వాటికి సంబంధించిన వివరాలను సేకరించారు.

టీఎస్‌పీతో పాటు డీఏపీ వేయాలి

ఈ సందర్భంగా ఏవో శ్రీకాంత్ మాట్లాడుతూ రైతులు టీఎస్‌పీతో పాటు డీఏపీ కూడా వినియోగించాల్సి ఉంటుందని, కేవలం టీఎస్‌పీ ఎరువును మాత్రమే వేయడం వల్ల పంటలు ఆశించిన స్థాయిలో ఎదగకపోయి ఉండవచ్చని తెలిపారు. పంటలకు అవసరమైన పోషకాలను సమతుల్యంగా అందించాల్సిన అవసరం ఉందన్నారు.అదేవిధంగా పంటల పరిస్థితిని మెరుగుపరిచేందుకు నానో యూరియాను ఉచితంగా అందించాలని సంబంధిత ఫర్టిలైజర్ నిర్వాహకుడిని ఆదేశించినట్లు ఏవో శ్రీకాంత్ తెలిపారు. నానో యూరియాను పిచికారీ చేయడం ద్వారా పంటలు కొంతమేర మెరుగుపడే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.

# మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి

**- అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్**

చేవెళ్ల,ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర): స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని, దేశభక్తి, ఐక్యత, సామాజిక సమానత్వాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్ అన్నారు. చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సున్నపు ప్రవీణ్ జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. యువతలో దేశభక్తి భావాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో ఐక్యత, సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. యువత సేవా దృక్పథంతో ముందుకు సాగి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను నేటి తరానికి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కో - ఆప్షన్ సభ్యులు, మాజీ జడ్పీటీసీ, వివిధ పార్టీల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యూరులో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

**గ్రామ పంచాయతీలో వేడుకగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు**

మల్హర్, ఆగస్టు 15 విజన్ ఆంధ్ర : కొయ్యూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కొండ రాజమ్మ-సమ్మయ్య ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సావేందర్, కార్యదర్శి పంచగిరి రాజు, కాంగ్రెస్ మండల జనరల్ సెక్రటరీ తెప్పల రజిత, వేమునూరి రమ, వార్డు సభ్యులు మధు, సరమ్మ, లక్ష్మి, గ్రామ శాఖ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే నాయకులు ఆయుబ్, లచ్చన్న, వేల్పుల మహేందర్, రాజేందర్, పాఠశాలల ప్రిన్సిపాల్స్ శారద, సుదర్శన్, రాజు, జీపీ సిబ్బంది, మహిళలు, విద్యార్థులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు...

**- ప్రభుత్వ. ప్రైవేటు కళశాల. పాఠశాల. ప్రభుత్వ కార్యలయాలు**

**- వివిధ పార్టీలు కుల సంఘాల నేతలఆధ్వర్యంలో జెండాల ఆవిష్కరణ**

సదాశివపేట :విజన్ ఆంధ్ర : 80 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణ. మండల గ్రామాలలోని లోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు. కళశాల పాఠశాలలు. పార్టీలు. వివిధ సంఘాల నేతల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేసి. మిఠాయిలు పంచుకొని స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలో ముందుగా పోలీస్ స్టేషన్ కార్యాలయంపై సీఐవెంకటేష్ వారి సిబ్బందితో జాతీయ జెండా ఆవిష్కరించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం కమిషనర్ శివాజీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ. వైస్ చైర్మన్ రేణుక చిరు వారి కౌన్సిల్ సభ్యుల సమక్షంలో జెండా ఆవిష్కరించారు. మార్కెట్ కమిటీ కార్యాలయం పై చైర్ పర్సన్ అలవేణినరసింహారెడ్డి. వాయిస్ చైర్మన్ కంది కృష్ణ వారి డైరెక్టర్ల ఆధ్వర్యంలోజాతీయ జెండా ఎగరవేశారు. అదే విధంగా ఫైర్ స్టేషన్. రిజిస్ట్రేషన్ కార్యాలయం. ప్రభుత్వ ఆసుపత్రి. ఆర్డబ్ల్యుఎస్. అగ్రికల్చర్. పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలు. పాఠశాలలు. యువజన సంఘాలు. అన్ని పార్టీల కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఎగరవేశారు. చివరగా మండల రెవెన్యూ కార్యాలయంపై తాసిల్దార్ హరిచంద్ర ప్రసాద్ సిబ్బందితో జెండా ఎగరవేసి పాల్గొన్న అతిథులకు మిఠాయిలు పంపిణీ చేశారు ఉషా కిరణ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి రాజు జెండా ఎగురవేశారు. కళాశాల. పాఠశాలల విద్యార్థులకు విద్యార్థులకు నిర్వహించిన ఆటల.పాటల పోటీల్లో విజేతలకు అతిథు ల చేతుల మీదగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీలను నాయకులు. కౌన్సిల్ సభ్యులు. మాజీ కౌన్సిలర్లు. పట్టణ ప్రముఖులు. తదితరులు పాల్గొన్నారు

# బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు అందుకున్న డాక్టర్ రాజేష్ ఆర్థోపెడిక్ సర్జన్



భూపాలపల్లి జిల్లా ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర ) జిల్లా కేంద్రంలో అంబేద్కర్ స్టేడియంలో 80వ స్వాతంత్ర వేడుకలు ప్రభుత్వం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క వేడుకలకు ముఖ్య అతిగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ ఎన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు భూపాలపల్లి జిల్లా బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు అందుకున్న డాక్టర్ రాజేష్ ఆర్థోపెడిక్ 2023 ఆగస్టు లో భూపాలపల్లి మెడికల్ కాలేజ్ మరియు 100 పడకల ఆసుపత్రిలో అసోసియేట్ ప్రొఫెసర్ గా మరియు ఆర్థోపెడిక్ సర్జన్ గా పనిచేస్తున్న ఇతనికి ఉత్తమ బెస్ట్ ఎంప్లాయ్ అవార్డును విప్ శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రెడ్డి మరియు కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదగా అందుకోవడం జరిగింది. డాక్టర్ రాజేష్ 100 పడకల ఆసుపత్రి తో పాటు వైద్య కళాశాలలో వైస్ ప్రిన్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ మరియు అసోసియేట్ ప్రొఫెసర్ ఆర్థోపెడిక్ గా సేవలందిస్తున్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- ఆటో డ్రైవర్ల సేవలు అభినందనీయం**

**- మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్**

గజ్వేల్, 15 ఆగస్టు 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో శనివారం ఆర్ అండ్ ఆర్ కాలనీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్ అండ్ ఆర్ కాలనీ ఆటో యూనియన్ అధ్యక్షులు చింతకింది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతావనికి స్వాతంత్ర్యం తీసుకురావడం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయక త్యాగాలు చేసిన మహనీయుల సేవలను స్మరించుకుంటూ జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ వేడుకలకు గజ్వేల్ మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్ ప్రత్యేక అతిథిగా హాజరై ప్రసంగించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను, వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ గుండెల్లో ఉంచుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఆటో కార్మికులు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ రవాణా సౌకర్యాన్ని అందిస్తున్న వారి శ్రమ అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామచంద్రం చారి, ఆర్అండ్ఆర్ ఆటో యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గద్దె రాగడిలో ఫుడ్ కోర్ట్ సీజ్

మందమర్రి, ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర) : స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని గద్దె రాగడి ఏరియాలో చికెన్ బిర్యాని,చికెన్ నూడిల్స్ అమ్మకాలు చేపడుతున్న జేపీ ఫుడ్ కోర్ట్ (హోటల్) సీజ్ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణ తెలిపారు. శనివారం మధ్యాహ్నం సానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సంతోష్ హోటల్లో తనిఖీ చేయగా చికెన్ బిర్యాని,నూడిల్స్,రైస్ లభించినట్లు చెప్పారు. ముందుగా నోటీసులు ఇచ్చినప్పటికీ విక్రయాలు చేపట్టడంతో మున్సిపల్ నిబంధనల ప్రకారం సీజ్ చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు. లభించిన ఆహారాన్ని సమీపంలోని డంపింగ్ యార్డు తరలించినట్లు చెప్పారు.